# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 | పేజీలు-19






## రాష్ట్ర విభజన అంశాల హామీపై

# బిఆర్ఎస్ మౌనం.. బిజెపి నిర్లక్ష్యం

- బిఆర్ఎస్ అడగలేదని తెలిపిన బిజెపి
- రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు ఇవ్వాలి
- రాష్ట్రానికి నిధులు తేవాల్సింది రాష్ట్ర కేంద్ర మంత్రులే
- కుల సర్వేలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2

ఎమ్మెల్సీ ఎన్నికలలో సాదాసీదా వ్యక్తిగా క్యూ లైన్ లో నిల్చుని ఓటు వేసిన మంత్రి పొన్నం దంపతులు

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం

- 25కి. మీ ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగం పనులు పూర్తి చేసింది కాంగ్రెస్
- 10ఏండ్లలో కేవలం 10 కి. మీ సొరంగం పనులు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- రూ.8లక్షలు కోట్లు అప్పు చేసిన కేసీఆర్.. ఈ ప్రాజెక్టు పనులు ఎందుకు పూర్తి చేయలేదు?
- ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 30లక్షలు ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూలమాల వేశాడా?
- మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి శ్రీకారం
- ఆరు గ్యారంటీల్లో 5గ్యారంటీలు అమలు చేసిన ప్రభుత్వం:ఎంపీ. మల్లు రవి
- 14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు:వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):** గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ - మిగతా2లో

# ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో రైల్వే కర్మయోగులు చేసిన అసాధారణ కృషికి కృతజ్ఞతలు తెలిపిన రైల్వే మంత్రి !

## మహాకుంభ్ 2025లో రికార్డు స్థాయిలో 17000ం రైళ్లు నడపబడినాయి

శ్రీ అశ్వినీ వైష్ణవ్ ప్రయాగ్‌రాజ్‌ని సందర్శించి , మహాకుంభ మేళా సమయంలో అసాధారణ పని చేసినందుకు రైల్వే కుటుంబంలోని ప్రతి ఒక్కరినీ అభినందించారు! గౌరవనీయ రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, ఫిబ్రవరి 27, 2025న ఉదయం మహాకుంభ్ 2025 - మిగతా2లో



# రాష్ట్ర విభజన అంశాల హామీపై బిఆర్ఎస్ మౌనం.. బిజెపి నిర్లక్ష్యం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హుస్నాబాద్ టౌన్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వేరు వేరు క్యూలైన్ల లో నిలబడి వినియోగించుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ

హుస్నాబాద్ ఉన్నత పాఠశాలలో పట్టబద్రునిగా ఓటు హక్కు వినియోగించుకున్న.. మిగతా పట్టభద్రులు అందరి విధిగా ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ ఆధారంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టు లపై మాట్లాడారన్నారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బిఆర్ఎస్ పార్టీ మమ్మల్ని సంప్రదించలేదు, రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదు గత ముఖ్యమంత్రి ప్రధాని వస్తే కలవడంలేదు, రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులను కలిసి ఏమేమి కావాలో అడుగుతలేరు అనే కారణంతో 10 సంవత్సరాలు నడిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి, మంత్రులు ఎంపీలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఫెడరల్ సిస్టంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృశ్య రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నాం అన్నారు.

రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి బాద్యులు అని వారు ఆపుతున్నట్లు ప్రజలు భావించాల్సి వస్తుందన్నారు. ఇప్పటి వరకు మెట్రో మలిదశ, మూసి, ఓఆర్ఆర్ అవతల ట్రిపుల్ ఆర్, హైదరాబాద్ తాగు నీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించాం అన్నారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చల్సి ఉందన్నారు. 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మిమ్మల్ని అడుగుత లేదని కారణం చూపారని మేము కాలికి బట్ట



కట్టుకొని కేంద్రం చుట్టూ తిరుగుతున్నాం అన్నారు. ఇవి రాకపోతే మా బాధ్యత అని ఉల్టా దాడి చేస్తున్నారని కేంద్రంలో ఉన్న అధికార పార్టీ మంత్రులుగా మీరు ఈ రాష్ట్ర ప్రయోజనాల కనుగుణంగా రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నిధులు తేవాల్సిందే అని నిధులు తేకపోతే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని అసమర్థులుగా చూస్తారన్నారు.

మీరు బిఆర్ఎస్ పార్టీ వేరు కాదు అని గమనించాల్సి వస్తుందన్నారు.

మీరు బిఆర్ఎస్ పార్టీ కలిసి ఇప్పుడు జరుగుతున్న పరిస్థితుల్లో

ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అని ముందు నుండి చెబుతున్నాం అన్నారు.

తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి మేము తెలంగాణ ప్రభుత్వముగా ప్రతి రూపాయి జీఎస్టీ ప్రతి పన్ను రూపమలో ఎక్కడ తేడా రానివ్వడం లేదన్నారు. కానీ తెలంగాణ ప్రయోజనాలపై కూడా అంతే స్థాయిలో గట్టిగా కొట్లాడుతాం అన్నారు.

తెలంగాణకు ప్రతి ప్రాజెక్టు తేవాల్సిన బాధ్యత కిషన్ రెడ్డిది లేదంటే భవిషత్ లో తీవ్ర పోరాటాలు జరుగుతాయన్నారు.

తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా తీసుకున్న కుల సర్వే పై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని కేంద్రం ఎప్పుడైతే ఈబీసీకి సంబంధించి మీరు షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చలిసిందే

రాజకీయ కారణం చూపిస్తే సరిపోదన్నారు. గుజరాత్ లో ప్రధాని స్టేట్మెంట్ ఉంది కానీ మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని చెప్పారన్నారు.

తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారని క్రికెట్ లు, పాకిస్తాన్, ఇండియా అంటూ రాజకీయాలు రెచ్చగొడుతున్నారన్నారు.

మాకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యం అన్నారు.

తమిళనాడు అన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరి మాట ఒక్క మాట మీద ఉంటారన్నారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసివచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలి వారి బాధ్యత లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదన్నారు. కేటీఆర్ మాటలు వింటే నవ్వుతున్నారని ఢిల్లి లో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు, పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారన్నారు.

అందరూ మంచిగా ఉండలని సమృద్ధిగా వర్షాలు ఉండలని శివరాత్రి మొక్కుకున్నాం అని

అందరూ మంచిగా ఉండలని కేటీఆర్ మొక్కుకో వర్షాలకు ఎవరు ఏం చేయలేరన్నారు. ఈ ప్రభుత్వం తాగు సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడలు లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు, అక్కు శ్రీనివాస్, చిత్తారి రవీందర్, ఎండి హసన్, కోమటి సత్యనారాయణ, చిత్తారి పద్మ, భూక్య సరోజన, గురాల లింగారెడ్డి, పెరుమాండ్ల నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో రైల్వే కర్మయోగులు చేసిన అసాధారణ కృషికి కృతజ్ఞతలు తెలిపిన రైల్వే మంత్రి !

-మొదటిపేజీ తరువాయి

కోసం భారత రైల్వేలు విస్తృతమైన సన్నాహాలను వ్యక్తిగతంగా సమీక్షించడానికి ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించారు. ఈ గొప్ప మతపరమైన సమావేశం పరిధి మరియు ప్రాముఖ్యతను గుర్తించి, ఆయన నార్త్ సెంట్రల్ రైల్వే (ఎన్. సి. ఆర్ ), నార్త్ ఈస్టర్న్ రైల్వే (ఎన్. ఈ. ఆర్. ), మరియు ఉత్తర రైల్వే (ఎన్. ఆర్ ) పరిధిలోని వివిధ స్టేషన్లను సందర్శించి ప్రత్యక్ష కార్యకలాపాలను అంచనా వేశారు. ఈ పర్యటన సందర్భంగా, ఆయన రైల్వే సిబ్బందితో సంభాషించారు, కీలక ఏర్పాట్లను పరిశీలించారు మరియు అపూర్వమైన భక్తుల ప్రవాహాన్ని నిర్వహించడానికి అన్ని వ్యవస్థలు సజావుగా పనిచేస్తున్నాయని నిర్ధారించారు. వివిధ విభాగాల మధ్య సజావుగా సమన్వయాన్ని శ్రీ వైష్ణవ్ ప్రశంసించారు మరియు అన్ని యాత్రికులకు సురక్షితమైన, సమర్థవంతమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని సులభతరం చేయడంలో భారత రైల్వే నిబద్ధతను పునరుద్ఘాటించారు.

రైల్వే మంత్రి గౌరవ ప్రధానిగారి నిరంతర మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు మరియు గౌరవనీయ హోంమంత్రి శ్రీ అమిత్ షా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ యాదవ్ మరియు పొరుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు యాత్రికుల భారీ ప్రవాహాన్ని నిర్వహించడంలో అచంచలమైన సహకారాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

రైల్వే కర్మయోగుల విశిష్ట అంకితభావాన్ని రైల్వే మంత్రి ప్రశంసించారు ఈ పర్యటన సందర్భంగా, గౌరవ రైల్వే మంత్రి స్వయంగా సమావేశమై, ఇంత పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన రైల్వే సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణీకులకు సహాయం చేసే ఫ్రంట్‌లైన్ సిబ్బంది నుండి ఆర్.పి.ఎఫ్., జి. ఆర్. పి. మరియు భద్రతను నిర్ధారించే పోలీసు సిబ్బంది వరకు, సజావుగా రైలు కార్యకలాపాలను నిర్వహించే ఇంజనీర్ల నుండి పరిశుభ్రతను కాపాడే సఫాయి కర్మీల వరకు, వైద్య సహాయం అందించే వైద్యులు మరియు పారామెడిక్స్ నుండి సహాయ కేంద్రాల అధికారులు మరియు ప్రయాణాన్ని సులభతరం చేసే బుకింగ్ సిబ్బంది వరకు – ప్రతి సహకారాన్ని గుర్తించారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడంలో సమన్వయంతో కృషి చేసిన టి.టి.ఈలు, డ్రైవర్లు, అసిస్టెంట్ డ్రైవర్లు, సిగ్నల్ మరియు టెలికాం సిబ్బంది, టి. ఆర్. డి మరియు విద్యుత్ బృందాలు, సహాయక స్టేషన్ మాస్టర్లు, నియంత్రణ అధికారులు, ట్రాక్‌మెన్ మరియు రైల్వే నిర్వాహకులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుండి చివరి వరుస వరకు ప్రతి ఉద్యోగికి ఆయన వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుండి చివరి వరుస వరకు, స్టేషన్ల గుండా నడుస్తూ, ప్రోత్సాహకరమైన మాటలు పంచుకుంటూ, లక్షలాది మంది యాత్రికులకు సజావుగా మహాకుంభ మేళా 2025 అనుభవాన్ని నిర్ధారించడానికి 24 గంటలూ అవిశ్రాంతంగా పనిచేసిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

రైలు కార్యకలాపాలలో అపూర్వమైన స్థాయి

2025 మహాకుంభ మేళా కోసం భారత రైల్వేలు తన ప్రారంభ కార్యాచరణ ప్రణాళికను గణనీయంగా అధిగమించాయి. మొత్తంగా 17,152 రైళ్లు నడపబడ్డాయి, ఇది మొదట ప్రణాళిక చేయబడిన 13,000 రైళ్లను అధిగమించింది. ఇది గత కుంభమేళాతో పోలిస్తే నాలుగు రెట్లు పెరుగుదలను సూచిస్తుంది. ఇందులో 7,667 ప్రత్యేక రైళ్లు మరియు 9,485 సాధారణ రైళ్లు ఉన్నాయి, యాత్రికులు తమ గమ్యస్థానాలకు సజావుగా మరియు సమర్థవంతంగా చేరుకునేలా చూసుకున్నారు. మహాకుంభ్ కు హాజరైన మొత్తం యాత్రికుల సంఖ్య 66 కోట్లు. ప్రయాగ్ రాజ్ లోని తొమ్మిది కీలక రైల్వే స్టేషన్లలో మాత్రమే 4.24 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించారు.

ప్రయాగ్‌రాజ్ ప్రాంతంలో మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలు

భారీ సంఖ్యలో యాత్రికులకు వసతి కల్పించడానికి, భారత రైల్వేలు ప్రయాగ్‌రాజ్‌లోని తొమ్మిది కీలక స్టేషన్లలో విస్తృతమైన మౌలిక సదుపాయాలు మరియు కార్యాచరణ మెరుగుదలలను అమలు చేశాయి, రెండవ ప్రవేశ ద్వారాలు, 48 ప్లాట్‌ఫారమ్‌లు మరియు 21 పాదచారుల వంతెనలను (ఎఫ్.ఓ.బిలు) జోడించి, కదలికను క్రమబద్ధీకరించాయి. ముఖ గుర్తింపు సాంకేతికత మరియు జనసమూహ నియంత్రణ కోసం డ్రోన్ పర్యవేక్షణతో సహా 1,186 సి. సి. టి. వి కెమెరాలతో నిఘాను బలోపేతం చేశారు. అత్యంత రద్దీ సమయాల్లో రద్దీని నిర్వహించడానికి, 23 శాశ్వత హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశారు, 23 భాషలలో బహుభాషా ప్రకటనలు మరియు కరపత్రాలు ప్రయాణీకుల కమ్యూనికేషన్‌ను మెరుగుపరిచాయి. 151 మొబైల్ యూ.టి.ఎస్కౌంటర్లు మరియు క్యూఆర్ –ఆధారిత వ్యవస్థతో సహా 554 కౌంటర్లతో టిక్కెట్ సౌకర్యాలు విస్తరించబడ్డాయి. అదనంగా, సజావుగా అనుసంధానాన్ని నిర్ధారించడానికి 21 రోడ్ ఓవర్ మరియు అండర్ బ్రిడ్జిలు (ఆర్. ఓ బి. లు /ఆర్. యూ. బి లు) నిర్మించబడ్డాయి.

వైద్య మరియు అత్యవసర సంసిద్ధతను బలోపేతం చేయడం

భారతీయ రైల్వేలు ప్రయాణీకుల భద్రత మరియు సౌకర్యాన్ని నిర్ధారించడానికి బలమైన వైద్య మరియు అత్యవసర సహాయ వ్యవస్థను అమలు చేశాయి. జిల్లా అధికారుల సమన్వయంతో కేంద్రీకృత సహాయక కేంద్రాలు, వైద్య సౌకర్యాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక దళాలు మరియు మొబైల్ టాయిలెట్‌లను ఏర్పాటుచేశారు. స్టేషన్లలో అదనపు క్యాటరింగ్ సేవలను ఏర్పాటు చేశారు. ప్రయాణీకుల కదలికను సజావుగా నిర్వహించడానికి, పార్శిల్ ట్రాఫిక్‌ను పరిమితం చేశారు మరియు సమర్థవంతమైన సిబ్బంది విస్తరణ మరియు వసతి కోసం యాప్ ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టారు. రేక్‌లు, కోచ్‌లు మరియు లోకోమోటివ్‌ల నిరంతర పర్యవేక్షణ కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది, అయితే కేంద్రీకృత ప్రయత్నాలు వారణాసి–ప్రయాగ్‌రాజ్ విభాగంలో చివరి 34 కి.మీ. ట్రాక్ లింకింగ్‌ను ఒక నెలలోపు వేగంగా పూర్తి చేయడానికి వీలు కల్పించాయి.

భారతీయ రైల్వేల నిబద్ధతకు నిదర్శనం

భారతీయ రైల్వేలు మహాకుంభమేళా 2025 కార్యకలాపాలను సజావుగా నిర్వహించడం వారికి ప్రజా సేవ పట్ల అచంచలమైన అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. బహుళ స్థాయి సమన్వయం మరియు అధునాతన జనసమూహ నిర్వహణ ద్వారా, రైల్వే వ్యవస్థలో లక్షలాది మంది భక్తులను విజయవంతంగా రవాణా చేసింది.

గౌరవ రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ఈ అసాధారణ ప్రయత్నాన్ని అభినందిస్తూ, వ్యక్తిగతంగా మొత్తం రైల్వే సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వారి అవిశ్రాంత అంకితభావం అందరికీ సజావుగా మరియు సమర్థవంతంగా ప్రయాణించేలా చేసింది. వారి నిబద్ధత మరియు జట్టుకృషి మరోసారి పెద్ద ఎత్తున కార్యాచరణ శ్రేష్ఠతలో నూతన ప్రమాణాలను నెలకొల్పాయి. తద్వారా దేశ రవాణా వ్యవస్థకు వెన్నెముకగా భారతీయ రైల్వే పాత్రను బలోపేతం చేశాయి.

# నివాస పెంకుటిల్లు దగ్ధం భారీగా ఆస్తి నష్టం

- నగదు బట్టలు సామాగ్రి దగ్ధం
- రోడ్డునపడ్డ నీరు పేద కుటుంబం

రాయపోల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

విద్యుత్ ప్రమాదంలో పెంకుటిల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని పెద్ద ఆరేపల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కోంపల్లి శంకరయ్య.భార్య లలితతో పాటు శివరాత్రి పండుగ దినోత్సవం సందర్భంగా రాత్రి ఇంట్లో దేవతలకు దీపం వెలిగించి ఇంటి బయట ఉన్నారు. కాగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వారు బయటకు పరుగులు తీశారు. కండ్ల ముందే తన సొంత ఇల్లు ఖాళీ బూడిద కావడం పట్ల పండుగ పూట విషాదం నింపింది రెక్కడితే గాని డొక్కనిండని నిరుపేద కుటుంబం ఇల్లు దగ్ధమవడంతో నీడ కోల్పోయి రోడ్డున పడింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం కంట నీరు పెట్టుకుంది. ప్రమాదంలో బట్టలు సామాగ్రి నగదు వ్యవసాయ పనిముట్లు బంగారం ఇంటి సామాగ్రి తదితర సామాగ్రి ఖాళీ బూడిద కావడంతో భార్యాభర్తలు కంటనీరు పెట్టుకొని తీవ్రవిషాదం నెలకొన్నదిగ్రామస్తులను తీవ్రంగా కలిసి వేచింది. ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబానికి



ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మాజీ సర్పంచ్ మల్లా గౌడ్ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

రాయపోల్ ఫిబ్రవరి 27

మెదక్, కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ రాయపోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం మందకోడిగా మొదలైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ఉపందు కుంది. ఈ ఎన్నిక బీజేపీ, కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎన్నికలను ప్రతిష్ట త్మాకంగా తీసుకోవడంతో పోరు రసవత్తంగా మారింది. ముఖ్యంగా యువత, నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రభావం చూపనున్నారు. కాగా గతంలో కంటే ఈ ఎన్నికల్లో యువత భారీగా తరలి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా రాయపోల్ మండలంలో పట్టబద్రులు 506 మంది ఉండగా 414 పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగి



ంచుకున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ 19 ఓట్లు ఉండగా 17 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ షేక్ లతీఫ్. ఎస్సై విక్కుర్తి రఘుపతి. పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చిగురాళ్లపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఒ ఎంఏ కరీం

పరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం పరిగి మండలంలోని చిగురాళ్ల పల్లి గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఏ కరీం సందర్శించారు. దీనిలో భాగంగా పంచాయతీలో గ్రామ ప్రజలందరూ మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యంగా వుండాలని, ఆరుబయట మలమూత్ర విసర్జన చేయడం ద్వారా అనేక రోగాలు రావడం జరుగుతుందని తెలిపారు.పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. గ్రామంలో అందరూ ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. వేసవి కాలందృష్ట్యా ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయ కుండా పొదుపుగా వాడుకోవాలని తెలియజేశారు. గ్రామంలో నర్సరీ, పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి సరఫరా పనులను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ యువ నాయకులు సలీమ్, జంగయ్య,



పంచాయతీ కార్యదర్శి సుమిత్ర, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన సంగీత జితేంద్రనాథ్ షెట్కార్ మాజీ జెడ్.పి.టీ.సి. దంపతులు

నారాయణఖేడ్ 27 ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):

నారాయణఖేడ్ పట్టణంలోని మర్వాడీ గల్లిలోని పురాతన శ్రీ మహాత్మ బసవేశ్వర మందిరంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగీత జితేంద్రనాథ్ షెట్కార్ మాజీ జెడ్.పి.టీ.సి. దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలయ పూజారి మడపతి సంతోష్ వారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్, మనూర్ మండల యువజన కాంగ్రెస్



ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్, మాజీ వార్డు మెంబర్ దిగ్వాల్ మనోహర్, కల్యాణి అశోక్, ఆలయ నిర్వాహకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం



రాయపోల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ వద్ద, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని దుబ్బాక నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలాపురం కనకయ్య యాదవ్ రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్ ఓటర్లను కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శశికాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కర్ణాకర్ కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు దయాకర్ యువజన నాయకులు దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, ఈదేశ్, నర్సింలు, స్వామి, మహేశ్ యాదవ్, ప్రశాంత్, మరియు ఇతర కార్య కర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మల్లన్న పెద్ద పట్నం



కొమురవెల్లి ప్రజాజ్యోతి :

ప్రశాంతంగా ముగిసిన మల్లన్న పెద్ద పట్నం సందర్భంగా బందో బస్తు నిర్వహించిన అధికారులను సిబ్బందిని అభినందించిన హుస్నా బాద్ ఏసీపీ సతీష్ ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి మాట్లాడు తూ తోట బావి సమీపంలో పెద్ద పట్నం కార్యక్రమం బుధవారం మధ్య రాత్రి పటిష్టమైన బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగి సిందని తెలిపారు. దాదాపు 30 వేల మంది భక్తులు పాల్గొనడం జరిగిందన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. ఈ బందోబస్తు కార్య క్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సతీష్, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, చేర్యాల సిఐ శ్రీను, కొమరవెల్లి ఎస్ఐ రాజు, చేర్యాల ఎస్ఐ నిరేష్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతగా ఎమ్మెల్సి ఎన్నికలు మండల అధ్యక్షులు హరీష్

కొల్చారం (ప్రజాజ్యోతి )

కొల్చారం మండలం టీచర్స్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయని మండల పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీకి అభ్యర్థికి ఓట్లు పడ్డాయన్నారు.అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఎంపీటీసీలు జడ్పిటిసిలు మరియు సర్పంచి గెలుస్తారని దీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు దృఢ విశ్వాసంతో ముందుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, రాజేందర్ గౌడ్, నాని ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్,గిరిజన మోర్చా అధ్యక్షుడు పూల్ సింగ్, మండల ఉపాధ్యక్షుడు పొట్టి ప్రకాష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్, యాదవ్ ,కిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు బిజెపి దుర్గయ్య, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జిలు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

### -భజన కీర్తనల మధ్య పల్లకి సేవ



తాండూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:

తాండూరు మండలం అంతారం తాండ లోని భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాలదేవస్థానంలో గురువారం రోజు పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. భూకైలాస్ వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్తలు శంకర్ నాయక్ పవర్, వాసు నాయక్ పవర్ లా కుటుంబ సమక్షంలో పూజారుల భజన కీర్తనలు ఆటపాటల మధ్య పల్లకి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పల్లకి సేవా కార్యక్రమం వాసు పవర్ నాయక్ నివాసం నుండి దేవాలయం వరకు ఆహ్లాదకరంగా పల్లకి సేవా ఊరేగింపు కొన సాగింది. అనంతరం హెూమం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి నైవిద్యాలు సమర్పించి వేద మంత్రాల సాక్షిగా కళ్యాణోత్సవం వేడుక నిర్వహించారు. ఇట్టి కళ్యాణోత్సవ వేడుకలకు సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. శివరాత్రి ఉపవాస దీక్షలు సైతం విరమించి భక్తులు ఆలయ ప్రాంగణంలోని నీటికొలనులో స్నానాలు ఆచరించి స్వామి వారికి పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి ఉపవాస దీక్షల లోనే ఆలయం వద్ద నిర్వహించిన అగ్ని గుండా ప్రవేశంలో నిప్పుల మధ్య నడిచి నా వసపవర్ నాయక్. ఇట్టి వేడుకలలో గ్రామస్తులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చదివేటప్పుడు వున్న అద్దె ఇంటిని పరిశీలించిన ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మెగా రెడ్డి.



వనపర్తి ప్రతినిధి , ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో చదివేటప్పుడు అద్దెకు ఉన్న ఇంటిని మార్చి రెండవ తేదీ వనపర్తి రాక సందర్భంగా సందర్శించ నున్నారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మెగా రెడ్డి వనపర్తిలోని ఇంటి యజమాని పార్వతమ్మ ను కలిసి ముఖ్యమంత్రి రెండవ తేదీ వనపర్తి వస్తున్నారని మీ ఇంటిని కూడా సందర్శిస్తారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గోవర్ధన్ సాగర్, శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ సమన్వయకర్త సతీష్, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆద్వర్యంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ప్రాముఖ్యతగల వృత్తి కోర్సుల పై అవగాహన

పరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):

ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రం (పియంకెకె) పరిగి బ్రాంచ్‌లో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ ఎస్ డి సి) నిర్వహిస్తున్న"కౌశల్ సంగమ్" పై ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు అలాగే ప్రాముఖ్యతగల వృత్తి కోర్సుల గురించి అవగాహన కల్పించారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా యువతకు దేశీయ తో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు, నమ్మకమైన, ధృవీకరించిన ఉద్యోగాలు, సులభమైన దరఖాస్తు ప్రక్రియ తాజా ఉద్యోగ సమాచారం వంటి ప్రయోజనాలు లభిస్తాయి అని తెలియచేసారు. ఈ అవకాశాన్ని వినియోగించు కోవడానికి www.nsdcjobx.com వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసు కోవాలని, లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలని తెలిపారు. మీ భవిష్యత్తును మెరుగుపరుచుకోండి - "కౌశల్ సంగమ్"లో మీ ఉద్యోగ అవకాశాన్ని కనుగొనండి! అని సూచించారు.ఈ సందర్భంగా, నిపుణులైన ఉపాధ్యాయులు అలాగే ప్రేరణాత్మక వక్తలు ప్రాముఖ్యతగల విషయాల పై మాట్లాడి, విద్యార్థులకు వృత్తిపరమైన మార్గ దర్శకత



అందించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయుక్తమయ్యే అవకాశాలను అందించడంలో ముఖ్యపాత్ర పోషించ నుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పియంకెకె పరిగి సెంటర్ మేనేజర్ వినయ్, పల్లవి కాలేజీ ప్రిన్సిపల్ తేజ తోపాటు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9059481494 సంప్ర దించాలని కోరారు.

## ఘనంగా తెలంగాణ మోటార్ రివైండింగ్ - ఇంజనీరింగ్ యూనియన్ మూడవ ఆవిర్భావ దినోత్సవం

కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27

కొడిపల్లి మండల కేంద్రంలోని మోటార్ రివైండింగ్ మెకానికల్ నందన్ రెడ్డి షాపు వద్ద గురువారం రోజున తెలంగాణ మోటర్ రివైండింగ్ ఇంజనీరింగ్ యూనియన్ మూడవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా మోటర్ రివైండింగ్ ఆర్ ఇంజనీరింగ్ యూనియన్ మండల అధ్యక్షుడు అల్మాయ్ పేట సుధాకర్ మాట్లాడుతూ మోటర్ వైండింగ్ ఆర్ ఇంజనీరింగ్ యూనియన్ సభ్యుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు వృత్తిరీత్యా ప్రాణాలు కోల్పోయిన వారికి ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా ప్రభుత్వం మండల కేంద్రంలో భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని మోటర్ రివైండింగ్ ఆర్ ఇంజనీరింగ్ యూనియన్ మెకానికల్ లకు కరెంట్ బిల్లులు మాఫీ చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి మెకానికల్ కు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ నందన్ రెడ్డి, ఇట్టబోయిన లక్ష్మణ్,




మండల ఉపాధ్యక్షుడు శ్రీశైలం, క్యాషియర్ ఉప్పరి నవీన్ , సభ్యులు శ్రీనివాస్, రాగుల సురేందర్ పటేల్, మాణిక్యం, జనార్ధన్, కుమార్ తదితరులున్నారు.

## ప్రయాగ్రాజ్ అయోధ్యను దర్శనం ముగించుకున్న కాంగ్రెస్ మాజీ పట్టణ యూత్ ప్రెసిడెంట్





### - హెూలియా దాసరి మిత్ర బృంద సంఘం

జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పట్టణ కేంద్రం చెందిన జహీరాబాద్ కాంగ్రెస్ ఎక్స్ యూత్ ప్రెసిడెంట్ దాసరి మ్యాకలి రాములు వారి మిత్ర బృందం కలిసిన హెూలియా దాసరితో కలిసి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళను సందర్శించి పుణ్యస్నానాల ఆచరించి అనంతరం అయోధ్యను రామ్ మందిరాన్ని దర్శించి వారణాసి పుణ్యక్షేత్రాలు దర్శించి తన స్వగ్రామం జహీరాబాద్ వెనుతిరిగి ప్రయాణం సాగించారు. కుంభమేళా స్నానానికి దాదాపు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని దీన్ని ఆది శంకరాచార్యులు ప్రారంభించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పురాణాల ప్రకారం, సాగర మథనం ప్రారంభ మైనప్పటి నుంచి కుంభం నిర్వహించినట్లు చెబుతారు. కుంభమేళా స్నానానికి దాదాపు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని దీన్ని ఆది శంకరాచార్యులు ప్రారంభించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పురాణాల ప్రకారం, సాగర మథనం ప్రారంభ మైనప్పటి నుంచి కుంభం నిర్వహించినట్లు చెబుతారు. ఈ సమయంలో కొన్ని అమృతపు చుక్కలు భూమిపై పడ్డాయి.ఇవి ఎక్కడపడితే అక్కడ కుంభం నిర్వహించారు. ప్రయాగ, నాసిక్, హరిద్వార్, ఉజ్జయినిలో అమృతపు చుక్కలు పడ్డాయని పురాణాల్లో ఉన్నాయన్నారు. కోట్లాది సత్పురుషుల మధ్య స్నానం ఆచరించడం తన జీవితం ధన్యమైందని అన్నారు. అంతే కాకుండా వారణాసి అయోధ్య ఉజ్జయిని మహంకాళేశ్వరం ఓంకారేశ్వర్ ను వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ టీఎంటీ మెంబర్ దాసరి, డి వెంకటేష్, చిట్టెపు బాలరాజ్, నరసప్ప, వెంకటప్ప తాండూర్, బాబు, లోకేష్, బి రవి, మేకల కృష్ణ, ఏ బన్ను, సందర్శించి దర్శించుకున్నారు.

# శివ అంటే..సర్వ మంగళకరం సిద్దేశ్వరానందగిరి మహారాజ్

**- జ్యోతిర్లింగాలకు సప్త హారతులు**

**- దత్తగిరిలో ముగిసిన శివరాత్రి వేడుకలు**

జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ )

శివ అంటే మంగళం. శివ అంటే శుభం, శివ అంటే సర్వకార్యజయం, శివ అంటే సర్వపాపహరం. వేదాల్లో శివుని పేరుకి ఇన్ని అర్థాలు ఉన్నాయని ఒక్కసారి శివనామస్మరణ చేస్తే చాలు పండితుడా, పామరుడా, చక్రవర్తా, కటిక పేదవాడా అని చూడదు. కోరిన కోరికలు తీరుస్తాడని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం అర్ధరాత్రి మహాశివరాత్రి సందర్భంగా ఆశ్రమంలోని 12 జ్యోతిర్లింగాలకు లింగోద్భవ సమయం 11:45 నిమిషాల నుంచి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష పుష్పార్చన ప్రారంభించారు. వేదమంత్రాలు, ఓం నమశ్శివాయ పంచాక్షరి నామంతో ఆశ్రమ పరిసరాలు శివ నామస్మరణతో మార్మోగింది. గురువారం ఉదయం



4:45 నిమిషాలకు జ్యోతిర్లింగాలకు సప్త హారతులను నిర్వహించారు. 5:10 నిమిషాలకు మహా మంగళ హారతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిగిరి మాత, జహీరాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్, నారాయణఖేడ్, బీదర్, హైదరాబాద్ కు చెందిన భక్తులు జ్యోతిర్లింగాల రుద్రాభిషేకానికి హాజరయ్యారు.

# అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన కొండా విజయ్



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో వెలిసిన అతి పురాతనమైన శివపార్వతులు గల ఏకైక దేవాలయం శ్రీశ్రీ అఖండలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అమావాస్య రోజు ఉదయం శ్రీశ్రీ అఖండ లింగేశ్వర స్వామి వారికి ఆలయ పూజారులు సిద్ద లింగస్వామి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులకు ఉపవాస దీక్షను విరమించేందుకు అన్నప్రసాద కార్యక్రమ దాత విజయ్ మెడికల్ యజమాని కొండా విజయ్ సహకారంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా మాదవి



విజయ్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో మహాశివరాత్రి వేళ ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీ అఖండలింగేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకొని అన్న తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొండా విజయ్ కుటుంబసభ్యులకు ఆ పరమశివుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ పూజారి సిద్ద లింగస్వామి శ్రీ శ్రీ అఖండ లింగేశ్వర స్వామి వారి ఆశీర్వాదాలను అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద దాత కొండ మాధవి విజయ్ కుమార్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి




**- మీడియా సమావేశంలో దళిత సంఘ నాయకులు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి27:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలోని పాఠశాలలో కొండప్ప స్కావెంజర్ పనిచేస్తున్నారు.ఆ రోజు కొండప్ప విధులకు వెలకపోవడంతో అంజిలమ్మ పాఠశాల విధులకు వెళ్ళింది.అదే గ్రామానికి చెందిన ఎల్లప్ప వారి కుటుంబంలో ఒకరు స్వీపర్గా పనిచేస్తున్నారు.వారం రోజుల క్రిందట అల్లిపూర్ గ్రామానికి చెందిన ఎల్లప్ప అంజిలమ్మ మరియు మహిళా సంఘం అధ్యక్షురాలు వెంకటమను దురుసు భాషలతో తిట్టినాడని తెలిపారు. ఆమె తిట్టిన వెంబడే వెంకటమ్మ మద్దూరు పోలీస్




స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని మీడియా ముందు తెలిపారు.మద్దూరు మండల ఎంఆర్పిఎస్ నాయకులు వెంకటమ్మ ఇంటినికి వెళ్లి ఆమెని పరామర్శించారు. ఎమ్మార్పీఎస్,డిబిఎస్ యు,బిఎస్పి నాయకులు మద్దూరు ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ కులం పేరుతో దూషించిన ఎల్లప్పపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మీడియా ముందు తెలిపారు.లేనియెడల దళిత సంఘాలు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, బీఎస్పీ డి బి ఎస్ యు నాయకులు,దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు

# పెద్దాపూర్‌లో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**-కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణం**



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహా శివరాత్రి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఉదయం నుండి ఆర్చకులు ఎంతో విశిష్టత గల శివ పార్వతుల విగ్రహాలను అలంకరించి పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్ష లో ఉన్న భక్తులు సాయంకాలం శివాలయం లో దీక్షను విరమించారు. శివాలయంలో బ్రహ్మ ముహూర్తాన ప్రాధాన అర్చకులు ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించి, నంది కోళ్ల సేవ కార్యక్రమం తో స్వామి వారి పల్లకిని గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగించిన అనంతరం అభిషేఖాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించి అన్నదాన వితరణ చేశారు. గ్రామం లోని యువకులు ఎద్దుల బండ్లను అలంకరించి శివాలయం చుట్టూ ప్రదక్షణలు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి27:

నారాయణపేట జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ లో మిషన్ భగీరథ బడ్జెట్ పన్నుల వసూలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిషన్ భగీరథ గురించి మాట్లాడుతూ గ్రామ గ్రామాన మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా అవుతున్నాయని వచ్చే వేసవిలో కూడా అలాగే సరఫరా చేయాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తెలుపాలని అధికారులను ఆదేశించారు. వేసవి యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు మున్సిపాలిటీ కమిషనర్లను ఆయా మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరాపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అలాగే బడ్జెట్ పై పన్నుల వసూళ్లపై మాట్లాడారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈ.ఈ.మిషన్ భగీరథ గ్రిడ్ పి.వెంకటరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు మిషన్ భగీరథ అధికారులు ఏ.ఈ. డి.ఈ. లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో చికెన్ మేళ చికెన్ పై అపోహాలు వద్దు

**-స్నేహ చికెన్ గ్రూప్ ఏజీఎం కృష్ణారెడ్డి**




నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

చికెన్ తినడానికి అపోహాలు వద్దని చికెన్‌ను నిరంభ్యంతరంగా తినవచ్చని స్నేహ చికెన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఏజీఎం జి.కృష్ణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో నిర్వహించిన చికెన్ మేళాను ఆయన ప్రారంభించారు. బర్డ్ ఫ్లూ వచ్చిందని చికెన్ తినవద్దని కొందరు ప్రచారం చేయడాన్ని ఆయన తప్పు పట్టారు.చికెన్ గాని గుడ్లు గానీ 70 డిగ్రీల సెల్సియస్ వేడిలో ఉడికించి తింటే ఎలాంటి వైరస్ ఉన్న పనిచేయదని చికెన్ తినవద్దని చెప్పే వారి మాటలు నమ్మవద్దని చికెన్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి చికెన్,గుడ్లతో తయారుచేసిన వంటకాలను ప్రజలకు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో స్నేహ చికెన్ గ్రూప్ నాగర్కర్నూల్ జిల్లా టీం లీడర్ ప్రవీణ్,శైలేందర్ రెడ్డిలతో పాటు చికెన్ సెంటర్లో యజమానులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహము చేసుకున్న జంటకు ప్రభుత్వ ప్రోత్సాహక బహుమతి

**- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి27:

కులాంతర వివాహము చేసుకున్న జంటకు ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతి అందజేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. గురువారం ఎం. యల్. ఎ. క్యాంపు కార్యాలయంలో ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన నవనీత రాజ్ కుమార్, ఉలిగుండ గ్రామానికి చెందిన ప్రియాంక హనుమదాస్ కులాంతర వివాహం చేసుకున్నారు. వారు ప్రభుత్వం అందించే పోత్సా బాహుమతి కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునగా వారికి ప్రోత్సహక బహుమతి మంజూరి కాగా ఒక్కో జంటకు రు.2.50 రెండు లక్షలయాబై వేల రుపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతి చెక్కులను లబ్దిదారులకు నారాయణపేట శాసన సభ్యురాలు డా.పర్ణికరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ కార్యాలయ సిబ్బంది పూజారి నర్సింహులు, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి27:

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ఛాంబర్ లో గురువారం అధికారులతో సమావేశమై, రంజాన్, సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాల పై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ డి.ఈ. కి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్లను సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు పోతామని తెలిపారు. పోలీస్, విద్యుత్ డిఎంహెచ్వో ఆర్డీవో సివిల్ సప్లై మున్సిపల్ కమీషనర్లు తదితర శాఖలు వారు సమిష్టి కృషి చేయాలన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ రెవిన్యూ సంబందించిన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. మున్సిపల్ కమీషనర్‌లు రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశం లో డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ రంజాన్ హెూలీ,ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రంజాన్ పండుగ రోజు ఈద్గాలో దాదాపు పదివేల మంది ప్రార్థనలో హాజరు అవు తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,డి. ఎస్. పి. లింగయ్య ఆర్. డి. ఓ. రాంచందర్, మైనారిటీ అధికారి ఎం. ఎ. రషీద్, డిఆర్డిఓ మొఘలాప్ప, విద్యుత్ శాఖడి. ఈ. జితేందర్ నాథ్, మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు అమీరుద్దీన్ అడ్వకేట్ అబ్దుల్ ఖాదర్, రఫీక్ చంద్, మొహమ్మద్ తాకి తదితరులు పాల్గొన్నారు.

## జనసందోహంతో ఏడుపాయలు పోతురాజుల గజ్జల మోత.. శివసత్తు సిగాలు





**- రెండవ రోజు పోటెత్తిన భక్తులు..**

**- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి**

**- కనుల పండువగా బండ్ల ఊరేగింపు**

మెదక్ ప్రతినిధి ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి

జాతరంటే జాతరే, ఇది జనం మెచ్చిన జాతరి కదం తొక్కిన భక్త జనంతో దారులన్ని నిండుకున్నాయి.దుర్గమ్మ నామ స్మరణతో ఏడుపాయల మారుమ్రోగింది. యువకుల కేరింతలు, డప్పు ఉప్పు మోత, శివ సత్తులు నృత్యాలు, వరుస కట్టిన ఎడ్ల బండ్లు అవే జాతరకు వన్నె తెచ్చాయి. నేత్ర పర్వంగా సాగిన వేడుకల్లో ప్రతి ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి జాతర రెండవ రోజు గురువారం జనాలు వెళ్ళువలా తరచి వచ్చారు.సమ్మోహన భరితంగా సాగిన ఉత్సవం సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచింది. జాతర తిలకించేందుకు తండోప తండాలుగాతరలివచ్చారు. ఉదయం నుండి భక్తుల రాక క్రమంగా పెరుగగా సాయంత్రం అయ్యే సరికి కిటకిటలాడింది. వన దుర్గా మాత ఆలయ ప్రాంగణం, రాజగోపురం ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. దుర్గ మాతను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండెనక బండి కట్టి ఆనవాయితీ ప్రకారం పాపన్నపేట సంస్థానాధికుల బండికి , ఈఓ చంద్రశేఖర్ లు కొబ్బరికాయాలు కొట్టి ఊరేగింపును ప్రారంభించారు,నాగ్సాన్పల్లి శివారులో నుండి మొదలైన ఊరేగింపు ప్రధాన వీధుల మీదుగా రాజగోపురం ముందునుండి సాగింది. సంప్రదాయ బద్ధంగా రంగురంగుల చీరలు, మామిడి తోరణాలు, వేప కొమ్మలు, పసుపు . కుంకుమలతో ఎద్దుల బండ్లు, మెరుపు కాగితాలు, దేవుళ్ళ చిత్ర పటాలతో గుమ్మటాల బండ్లను శోభాయమానంగా తీర్చి దిద్దారు.భక్తులు జయహెూ దుర్గమ్మ అంటు జయజయ ధ్వానాలు చేస్తుండగా బండ్లు వరుసగా ముందుకు సాగాయి. దారికి ఇరువైపులా నిలబడిన భక్తులు ఊరేగింపును దుర్గ భవాని జై అంటూ భక్తులు చేసిన నినాదాలతో ఏడుపాయాల్లోని కొండ కొనలు ప్రతిభవించాయి. కన్నుల పండుగగా బండ్ల ఊరేగింపు జాతరలో అత్యంత ప్రధాన దట్టమైన బండ్ల ఊరేగింపు వైభవంగా జరిగింది. జానపదులు వారి బండ్లను అందంగా వైభవంగా నిర్వహించారు. వాటిపై వేప కొమ్మలు చేత పట్టుకొని శివసత్తుల సిగాలు, ఊగుతుండగా. ఎడ్లు పరుగులు తీశాయి. ఆలయ ఈఓ చంద్రశేఖర్ తోపాటు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి లు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్త్ నిర్వహించారు. నేడు రథోత్సవం ఏడుపాయాల జాతరల్లో మూడవ రోజు అయిన శుక్రవారం రాత్రి రథోత్సవం జరుగుతుంది. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలకరించిన రథాన్ని తాళ్ళతో భక్తులు లాగుతారు.

# అధిక నిధులు తెచ్చి రోడ్ల అభివృద్ధికి శ్రద్ధ తీసుకుంటాను





– రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):

జిల్లాకు అధిక నిధులు కేటాయించి రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మర్పల్లి మండలంలో 3.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కల్కోడ గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.62 కోట్ల రూపాయల వ్యయంతో అదేవిధంగా రావులపల్లి గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.87 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు పునరుద్ధరణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు.అనంతరం రావులపల్లి గ్రామంలో శ్రీ పార్వతీ సమేత పీఠాం బరేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పూజా, కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని, గుడి చుట్టూ ప్రదక్షిణలు గావించి పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇఇ శ్రవన్ ప్రకాష్, డిఇ శ్రీధర్ రెడ్డి, పంచాయత్ రాజ్ డీఇ జితేందర్, తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సహాయ పరికరాల కోసం అంచనా శిబిరం

– అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లాలో మార్చి 03 నుండి నుండి మార్చి 05 వరకు 3 రోజుల పాటు దివ్యాంగుల అంచనా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ ధర్మ విద్యాలయం శిబిరానికి ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. భారత ప్రభుత్వ ఎడిఐపీ పథకం కింద గుర్తించబడిన, అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయాలు, ఉపకరణాలను అందించడం కోసం వికారాబాద్ జిల్లాలో భారత ప్రభుత్వ ఏడీఐపి పథకం కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిల్స్ , హ్యాండ్ ప్రొపెల్డ్ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను సూచించడానికి 03 రోజుల శిబిరాలను నిర్వహించడం జరగుతుంది కావున పైన పేర్కొన్న తేదీలలో ఆసక్తి గల దివ్యాంగులు శిబిరాలకు హాజరు కావాలన్నారు. వైకల్య ధృవీకరణ పత్రం అన్ని సహాయాలు, ఉపకరణాలకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరి కలిగి ఉండాలని, సంబంధిత దివ్యాంగ కాబోయే లబ్ధిదారుడు లేదా వారి సంరక్షకుల అన్ని వనరుల నుండి నెలవారీ ఆదాయం 22,500 రూపాయలు లేదా అంతకంటే తక్కువ ఉన్నట్లు చూపించే ఆదాయ రుజువు కాపీ కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం అధికారి, ఎమ్మెల్యే, ఎంపీ ధ్రువీకరణ లేదా బిపిఎల్ రేషన్ కార్డ్ లేదా దివ్యాంగ పెన్షన్ రుజువు ద్వారా జారీ చేయబడి ఉండాలని తెలిపారు. దివ్యాంగ జన ఆధార్ కార్డు కాపీ. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కలిగి ఉండాలని ఆమె తెలిపారు. సమాచారం నిమిత్తం 8179432874 ఫోన్ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా అసిస్టెంట్ కలెక్టర్ తెలిపారు. ఇది సదరం క్యాంపు కాదని, ఇక్కడ ఎటువంటి సర్టిఫికెట్స్ ఇవ్వబడవు. సర్టిఫికెట్స్ ఉన్నవారికి ఉచితంగా సహాయాలు అందించడానికి రిజిస్ట్రేషన్ చేసే క్యాంపుగా గుర్తించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర బృందం



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):

భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న డాక్టర్ రాజేష్ , డాక్టర్ సురేష్ కుమార్ బృందము గురువారం నుండి మూడు రోజులపాటు వికారాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ బృందము మొదట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ తో పాటు డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం అధికారులతో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి చర్చించి, క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానం గురించి పరిశీలించ డానికి చెన్ గోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మన్నెగూడ ఆరోగ్య ఉపకేంద్రము, పరిగి లోని సామాజిక ఆరోగ్య కేంద్రం తోపాటు దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన అసంక్రమిత వ్యాధులు (ఎన్ సి డి), ట్యూబర్కులోసిస్ వ్యాధిగ్రస్తుల గుర్తింపు, చికిత్స, తదనంతర ఫాలోప్ సేవలు అవసరమైన వారికి రిఫరల్ సేవలు, మాతా శిశు సంరక్షణ సేవలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు, గర్భవతులు, బాలింతలకు సరైన సమయంలో నమోదు తోపాటు అవసరమైన సేవలు, ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూ డడం వంటి అంశాల పై పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర మరియు ప్రమాదకర లక్షణాలు కలిగిన గర్భవతులలో సిజేరియన్ ప్రసవాలు జరిగేలా చూడడం, స్కానింగ్ సౌకర్యము వంటి వివిధ సౌకర్యాల గురించి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో సేవలు అందించడంలో ఆరోగ్య కేంద్రాలలో వసతులు కల్పించడంలో తగు సూచనలు చేయడమే కాకా, ఇంకా రెండు రోజులపాటు జిల్లాలో పర్యటించి భారత ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ బృందంతో పాటుగా డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ జీవరాజ్, డాక్టర్ రవీంద్ర యాదవ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నిరోషా, డాక్టర్ బి బి జానీ, డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి రోజు సింగోటంలో అద్భుతం

-స్వామి వారి పై పడ్డ సూర్యకిరణాలు



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలోని సింగోటం లోని శవ కేశవ రూపమైన శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో శివ రాత్రి నాడు అరుదైన దృశ్యం వెలుగు చూసింది. ఆలయ ప్రధాన పూజారి సతీష్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం శివ రాతి రోజు పూజా కార్యక్రమాలలో భాగంగా స్వామి వారికి అభిషేకం చేస్తూండ గా సూర్యకిరణాలు స్వామివారి నిజస్వరూపం పై పడ్డాయని, స్వామి వారి దర్శనంపై సూర్య కిరణాలు పడడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆలయ తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయ ప్రాంగణమంతా శివ నామస్మరణతో మార్మోగింది.

## సిర్గాపూర్ లో ప్రశాంతవంతగా ఎమ్మెల్సీ పోలింగ్



సిర్గాపూర్ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతవంతంగా ముగిసింది. ఉదయం నుంచి ఓటర్లు ఒక్కొక్కరుగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు.పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. కాగా పోలింగ్ కేంద్రం చుట్టూ పక్కల 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంది. మొత్తం 28/29 – 96% వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాలమహానాడు అధ్యక్షుడు విశ్వనాథ్

కంగ్టి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)



మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల పోలింగ్ బూత్లో మాల మహానాడు ఖేడ్ నియోజక వర్గ అధ్యక్షులు విశ్వనాథ్ తమ కార్యకర్తలతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువకులు మహిళలు స్వేచ్ఛయుతంగా ఓటింగ్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది పెద్ద ఆయుధం లాంటిదని అన్నారు. ఓటు వేస్తేనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి నంది పలుకుతామని తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి సహకరించిన పోలీసు అధికారులకు ఉపాధ్యా యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్ రెడ్డి గెలుపు కాయం

**- నర్సాపూర్ ఇంచార్జి రాజిరెడ్డి**



కొల్చారం (ప్రజాజ్యోతి )

ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని పిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం నాడు మండల కేంద్రంలోని కొల్చారం మండలం టీచర్స్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల ను జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ భారీ ఎత్తున కాంగ్రెస్ మద్దత్తు అభ్యర్థులకు ఓట్లు పడ్డాయన్నారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఎంపీటీసీలు జడ్పిటిసిలు మరియు సర్పంచి గెలుస్తారని దీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు దృఢ విశ్వాసంతో ముందుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శేఖర్, గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, నెల్లిరాజు, గొండ కృష్ణ, అక్రమ్, మన్నే శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, మురళి, ఆగం గౌడ్, కుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## అల్లాదుర్గంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



అల్లాదుర్గం ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. నిజామాబాద్ మెదక్, కరీంనగర్, అదిలాబాద్, పట్ట భద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం అల్లాదుర్గం మండలంలో ప్రశాంతంగా జరిగింది. పట్టభద్రుల స్థానానికి అల్లా దుర్గం మండలంలో 447 మంది ఓటర్లు ఉండగా 328 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 73.37% ఓటింగ్ జరిగింది . అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ లో మండలంలో 11 మంది ఓటర్లు ఉండగా 11 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు . 100% పోలింగ్ జరిగింది. తాసిల్దార్ మల్లయ్య పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏఎస్ఐ తుకారం ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్నేపల్లి మచ్చలేని మంచి గ్రామమాజీ సర్పంచ్ చంద్రయ్య గుండెపోటుతో వృత్తి



మోమిన్ పేట్ ఫిబ్రవరి28 (ప్రజాజ్యోతి)

మోమిన్ పెట్ మండల్ ఎన్నికే పల్లి మాజీ సర్పంచ్ చంద్రయ్య ఈరోజు గుండెపోటుతో మరణించడం జరిగింది ఇది తెలిసిన గ్రామస్తులు చంద్రయ్య మరణ వార్త వినగానే గ్రామస్తులు దుర్గ శ్లోకంలోకి వెళ్లారు మా గ్రామంలో మాజీ సర్పంచ్ చంద్ర లాంటి మంచి వ్యక్తిని కోల్పోయామని గ్రామస్తులు ఎంతో బాధపడుతున్నారు పిలిస్తే పలికేవాడు మాట చెప్తే వినేవాడు గ్రామస్తులు ఆయన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గ్రామస్తులు ఎంతో ఆ విధంగా చెప్పడం జరిగింది ఆయన ఐదు సంవత్సరాలు సర్పంచ్ బాధ్యత చేపట్టినప్పటికీ తనకంటూ ఏమి సంపాదించుకోకుండా గ్రామం మేలుకోసము ఆయన ఎంతో కృషి చేశాడని గ్రామస్తులు నాయకులు సర్పంచులు చెప్పడం జరిగింది సర్పంచ్ గా ఉండి కూడా ఆయన ఏనాడు గర్వపడకుండా ప్రజలతో పని చేసుకుంటూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నాడు గ్రామపంచాయతీలు వచ్చిన ఆయన సమాధానం చెప్పి పంపించేవాడని గ్రామస్తులు చెప్పడం జరిగింది ఆయన పిలిచే పిలుపు ప్రవర్తన ఎదుటి వ్యక్తికి సంతోషపరిచే విధంగా మాట్లాడేవాడు ఎవరికైనా కోప్పడే వ్యక్తి కాదని చిన్నపిల్లల నుండి పెద్దల వరకు తన సొంత బిడ్డల్లా చూసుకునేవాడ ఇలాంటి మంచి నాయకుడు మా గ్రామానికి ఇలాంటి మంచి వ్యక్తిని కోల్పోయామని అన్నారు ఆయన గ్రామానికి చేసే సేవలు మరువలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం ఆయన కాంగ్రెస్ పార్టీకి ఎంతో రుణపడి ఉన్నాడని గ్రామస్తులు చెప్పడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటే ఆయనకు ఎంతో అభిమానం కాంగ్రెస్ పార్టీ గురించైనా ఏమైనా త్యాగం చేయడానికి సిద్ధపడే వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ లీడర్ చెప్పడం జరిగింది మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నాతో నాతో 12 సంవత్సరాలు అనుబంధ ఉందని ఆయన చెప్పడం జరిగింది నేను ఎప్పుడు కనిపించినా నాతో ప్రేమతో మాట్లాడే వ్యక్తి అలాంటి వ్యక్తి చనిపోయిన వార్త తెలిసిన వెంటనే నేను ఎంతో బాధపడ్డాను కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన కుటుంబానికి అండగా ఉంటాదని ఆయన చెప్పడం జరిగింది స్పీకర్ ప్రసాద్ కుమార్ అంటే ఆయనకి ఎంతో ప్రేమ ఆయన మోమిన్ పేట్ వస్తున్నాడు అంటే చంద్రన్నకు ఎంతో సంతోషం అలాంటి నాయకుడ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు అని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి సైదుల్లాపూర్ పి వెంకట్ రెడ్డి మండల యూత్ నాయకులు సుభాష్ మానయ్య వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు. టిఆర్ఎస్ మోమిన్ పేట్ పార్టీ అధ్యక్షుడు డి వెంకట్ శైలపురం రాజరత్నంవారితో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు ఎలాంటి పార్టీ నాయకులు అయినా ప్రేమ అనురాగాలతో పిలిచే మంచి వ్యక్తి అని వివిధ పార్టీ నాయకులు గర్వంగా తెలియపరిచారు.



## మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు

యాలాల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యాలాల మండలం గోవిందరావుపేట గ్రామంలో జిల్లా మాజీ కోఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శివాలయ ప్రాంగణం శివనామస్మరణలతో మార్మోగాయి. ఈ సందర్భంగా అక్బర్ బాబా మాట్లాడుతూ... హిందువులకు ఎంతో పవిత్రమైన పర్వదినమైన శివరాత్రి రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల పై ఆ పరమశివుడి కృప ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నాన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సారధ్యంలో తాండూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడం ఖాయమన్నారుఖాయమన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



డైరెక్టర్ గోనె శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా శివపార్వతుల కళ్యాణం

రాయపోల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవాలయాలలో శివ నామ స్మరణ తో మార్మోగాయి ఆలయాల వద్ద ఉదయం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం లాగే నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయాలను విద్యుత్కాంతి దీపాలతో రంగు రంగులతో సుందరంగా వైభవంగా తీర్చిదిద్దారు. రాయపోల్ మండల కేంద్రంలో ఉమా పార్టీశ్వరాలయం బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాయాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం అన్నదాన కార్యక్రమంం నిర్వహించారు. రామారం గ్రామంలో మహ దేవుని దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలు రుద్ర హెూమం, తదుపరి శివ కళ్యాణం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనం నిర్వహించారు. గురువారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వేదపండితులు మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహి



ంచారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద జాతర జరిగింది. కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో రాయపోల్, రామారం, గొల్లపల్లి, ఉదయపూర్ చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా పెంటయ్య గుప్తా

**పరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన మంత్రిత్వ శాఖ బీఎస్ఎనఎల్ సలహా కమిటీ సభ్యులుగా పెంటయ్య గుప్తా ను నియమించారు. పరిగి పట్టణానికి చెందిన పెంటయ్య గుప్తా బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి గా పార్టీ కార్యక్రమాలలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పెంటయ్య గుప్తా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో నిజాయితీగా పనిచేసిన వారికి పదవులు వస్తాయని అనడానికి నిదర్శం అని, నన్ను టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్గా నియమకం కావడానికి పూర్తిగా సహకరించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి పరిగి నియోజకవర్గం నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్వెన్న ఈశ్వరప్ప కు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

**నియామకం జరిగిన తర్వాత మొదటిసారి టిఎసి సమావేశం...**

బిఎస్ఎన్ఎల్ భవన్ హైదరాబాదులో టిఎసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది హాజరైనారు. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ప్రజలకు మరింత చెరువ అయ్యేందుకు ప్రణాళికలు చర్చించడం జరిగిందని,



ఇప్పుడు బిఎస్ఎన్ఎల్ లో 4జి సేవలు అందుబాటులోకి వచ్చాయని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లక్ష టవర్లను ఏర్పాటు చేయడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 3000 టవర్లను ఏర్పాటు చేసి ప్రజలకు బిఎస్ఎన్ఎల్ సేవలు మరింత దగ్గర అయ్యో విదంగా చర్యలు చేపట్టామని తెలియ జేయడం జరిగింది. ప్రయివేట్ రంగంలో ని నెటవర్క్ లు మొదట్లో ఆఫర్ లు ప్రకాటించి తరువాత పెంచుతున్నారు కాబట్టి ప్రజలు బిఎస్ఎన్ఎల్ నెటవర్క్ లో చేరాలిని తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**జగదేవపూర్: ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి)**

మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జగదేవపూర్ మండల కేంద్రంలో గురువారం ప్రశాంతంగా ముగిసాయి. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి పట్టాబద్రులు ఉత్సాహంగా క్యూ లైన్ లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మునిగడప గ్రామానికి చెందిన మచపతి రమేష్ చెన్నై లో రైల్వే శాఖ లో ఉద్యోగం చేస్తాడు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చెన్నై నుండి వచ్చి జగదేవపూర్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నాడు. మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 974 మంది ఓటర్లు ఉండగా 742 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు 50మంది ఉండగా 49మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాలుగు గంటల తర్వాత పోలింగ్ కేంద్రం గేట్



ను మూసివేయగా కొంతమంది ఓటర్లు సమయం దాటి పోవడంతో నిరుత్సాహంగా వెళ్ళిపోయారు. పోలింగ్ కేంద్రం వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ ను విధించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల విజయం ఖాయం

**-మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు**

**జగదేవపూర్: ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి)**

గ్రాడ్యుయేషన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థుల విజయం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు అన్నారు. గురువారం మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ పట్టాబద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని జగదేవపూర్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు మాట్లాడుతూ.. నిరుద్యోగుల సమస్యల పట్ల పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నో హామీలు ఇచ్చి, వారి సమస్యలు పట్టించుకోకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు. నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ కు తగ్గిన బుద్ధి చెప్పడం ఖాయం అని జోస్యం చెప్పారు. పట్టాబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బరిలో నిలపకుండా ముందుగానే ఓటమిని అంగీకరించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



మండల అధ్యక్షుడు అయిలయ్య, బీజేపీ జిల్లా నాయకులు కుడిక్యాల రాములు,గర్నెపల్లి కృష్ణమూర్తి, గుర్రం శ్రీధర్, బుద్ద మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, గణేష్, మల్లేశం, శివకుమార్, మహిపాల్ రెడ్డి, స్వామి తదితరులు ఉన్నారు.

## జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న తహాశీల్దార్ వెంకటేష్



**బషీరాబాద్ ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం జీవన్గి కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గురువారం రోజు ప్రత్యేక పూజలో తాసిల్దార్ వెంకటేష్, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో తాసిల్దార్ వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశంకు ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో తాసిల్దార్ మాట్లాడుతూ శ్రీ మాదేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మండల ప్రజలు ఉండాలని మహాదేవపును కోరు కుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్ కుమార్, నగేష్, ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో వంతెన,పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు.



**కోటిపల్లి/బంటారం ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**

కోటిపల్లి నుంచి తాండూర్ వెళ్లే మార్గంలో అన్న సాగర్ గ్రామం వద్ద నిర్మించిన వంతెన కూలే పరిస్థితిలో ఉంది. అక్కడినుంచి చాలా గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన కోటిపల్లికి ప్రభుత్వ కార్య కలాపాల నిమిత్తం వస్తూ పోతూ ఉంటారు. రోజు విద్యార్థులు కూడా చదువు నిమిత్తం ఇక్కడికి చాలామంది వస్తుంటారు. అప్పటి ముఖ్యమంత్రి చిన్నారెడ్డి గారి హయాంలో నిర్మించిన వంతెన కూలిపోయే ప్రమాద స్థితిలో ఉంది. వంతెన నిర్మించి చాలా రోజులవుతున్న సందర్భంగా ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని వర్షాకాలంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఏ క్షణంలో ఏమవుతుందో అని వివిధ గ్రామాల ప్రజలు మాట్లాడుకుంటున్నారు. నిత్యం ఈ మార్గం గుండా తిరిగే ప్రజాప్రతినిధులు అధికారులుకు చీమ కుట్టినట్లు అయినా కూడా లేదు. అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజల కష్టాలను అర్థం చేసుకొని రాబోయే వర్షాకాలం నాటికి వంతెన నిర్మాణానికి కృషి చేయగలరని ప్రజలు కోరు తున్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండం వనిత



**చిన్నకోడూరు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగుకేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న చిన్నకోడూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండం వనిత రవీందర్ రెడ్డిలు. పట్ట భద్రులందరూ తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని మంచి పౌరులుగా నిలవాలని వారు సందర్భంగా తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ




**చిన్నకోడూర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలోని ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ .గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ శ్రీహరి యాదవ్ .మాజీ సర్పంచులు ఉమేష్ చంద్ర .పద్మ గోవింద గిరి స్వామి యాదవ్ .మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్. పట్టభద్రులు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంచి పౌరులుగా నిలవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**చేర్యాల ప్రజాజ్యోతి :**
వరంగల్, ఖమ్మం ,నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ చేర్యాల,మద్దూరు, కొమరవెల్లి, ధూల్మిట్ట, మండలాల పరిధిలోని కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. చేర్యాల మండలం లో టీచర్స్ ఎమ్మెల్సీ 124 ఓట్లు ఉండగా 117 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొమరవెల్లి మండలంలో టీచర్స్ ఎమ్మెల్సీ 6 ఓట్లు ఉండగా 5 మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మద్దూరు మండలంలో టీచర్స్ ఎమ్మెల్సీ 28 ఓట్లు ఉండగా 27 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దూల్మిట్ట మండలంలో టీచర్స్ ఎమ్మెల్సీ 8 ఓట్లు ఉండగా 7 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# తీగుల్ శివపార్వతి ఆలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

**జగదేవపూర్: ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి)**
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో పురాతన శివ పార్వతి ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు,గురువారం, ఆలయంలో భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు, రాంనగర్ కు చెందిన గంద్ర నరేందర్, రాజేందర్ ,రాఘవేందర్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో మహా అన్న ప్రసాదం అందజేశారు, ఈ సందర్భంగా ఆలయ అయ్యవారు పుల్లూరి నాగరాజు, వినయ్ మాట్లాడుతూ, పురాతన ఆలయం శివపార్వతుల దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుంటే మహా పుణ్యం లభిస్తుందని, తీగుల్ గ్రామంలో, ప్రత్యేకమైన మూడు ఆలయాలు ఉంటాయని అందులో భాగంగా శివపార్వతుల ఆలయం ప్రత్యేకమైన గుర్తింపు పొందిందని దాదాపు 11వ శతాబ్దంలో ఈ గుడి నిర్మాణం జరిగినట్టు పురాణాల ద్వారా తెలుస్తుందని ఇక్కడ ప్రతి శివరాత్రి సందర్భంగా మూడు రోజులు అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని, శివరాత్రి ఉత్సవాలకు సహకరించిన



ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఆలయ అభివృద్ధి కోసం ఆలయానికి దాతలు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బసప్ప, నిరంజన్, వికాస్, సాయి చరణ్ ,జస్వంత్, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలి

**- కాన్గల్ లో దుబ్బ రాజేశ్వర స్వామి జాతరలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**తొగుట ఫిబ్రవరి27 (ప్రజా జ్యోతి):**
రాజ రాజేశ్వర స్వామి దయతో ప్రజలంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కోరారు.. మండలంలోని కాన్గల్ లో జరిగిన జరిగిన దుబ్బ రాజేశ్వర స్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మహా శివరాత్రి సందర్భంగా ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి రావడం జరుగుతుందన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు..దుబ్బాక సొసైటీ చైర్మన్ శేర్ల కైలాసం, నాయకులు జన్నారెడ్డి, జీడిపల్లి రాంరెడ్డి, సుతారి రమేష్ లను సన్మానించారు. కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు ఎం ప్రేమల చంద్రారెడ్డి, మాధారం మల్లయ్య, నాయకులు శ్రీధర్, కర్ణాకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యం అంక్ష రెడ్డి

**మర్కూక్ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి )**
ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి అన్నారు, గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అఖండ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అని, బిజెపి మాటలకే పరిమితమైన పార్టీ అని, బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయక పోవడం లో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదని, కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తాండ కనకయ్య గౌడ్, పాములపర్తి తాజా



మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, ర్యాకం యాదగిరి,గోవర్ధన్,తిరుపతి రెడ్డి, గుర్రాల నర్సింలు, సురేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మల్లన్న స్వామిని దర్శించుకున్న డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

**మార్కూక్ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి )**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట చేబర్తి గ్రామాల మధ్య వెలసిన శ్రీ మల్లికార్జున ఆలయం లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు గురువారం డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మల్లన్నస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసిన యాదవ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, నరసన్నపేట తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, వెంకటేష్, లింగం, ఐలయ్య, రమేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



# వాళ్లకు సొంత అవసరాలే తప్ప ప్రజా ప్రయోజనాలు ఎక్కడివి..





- మద్దూరులో మాజీ మంత్రి భోగ భాగ్యాల కోసం రోడ్డు
- షాద్ నగర్ నియోజకవర్గ నుండి ఆనాడు వేలాది మట్టి ట్రిప్పులు తరలించారు
- మద్దూరు - చేగూరు మధ్య రోడ్డు కోసం ప్రయత్నించని మాజీ ఎమ్మెల్యే అంజయ్య, మంత్రి జగదీశ్వర్ రెడ్డి
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం
- మాజీ ఎంపీపీ "శివశంకర్ గౌడ్" నేతృత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు
- చేగూరు,బుగ్గోని గూడ, బండోని గుడ, వెంకమ్మ గూడ గ్రామాల్లో రోడ్ల పనుల ప్రారంభోత్సవం

**నందిగామ, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**

బీఆర్ఎస్ నేతలకు సొంత అవసరాలే తప్ప ప్రజా ప్రయోజనాలు పట్టలేదని, గడిచిన పదేళ్లలో రెండు గ్రామాల మధ్య మంచి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కూడా నిర్లక్ష్యం చేశారని.. మాజీ మంత్రి భోగభాగ్యాల కోసం రోడ్లు వేసుకున్నారే తప్ప ప్రజల బాగోగులు పట్టించుకోలేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నేత ఎం. శివశంకర్ గౌడ్ నేతృత్వంలో చేగూరు, బుగ్గోని గూడ, బండోని గుడ, వెంకమ్మ గూడ గ్రామాల్లో రోడ్ల పనుల ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలు రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మద్దూరు వద్ద టిఆర్ఎస్ మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి అంగరంగ వైభవంగా ఫామ్ హౌస్ కట్టుకున్నాడని, అదేవిధంగా రోడ్డు కూడా తన ఫామ్ హౌస్ వరకే పరిమితం చేశారని కనీసం ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనాల కింద రోడ్డు కూడా వేయలేదని విమర్శించారు. మద్దూరు చేగురు మధ్య సుమారు 6 కిలోమీటర్ల దూరం ఉంటుందని ప్రజల అవసరాల కోసం రోడ్డు వేసి ఉంటే ఎంతో ప్రయోజనం చేకూరేదని గుర్తు చేశారు. ముఖ్యంగా షాద్ నగర్ నియోజకవర్గం నుండి జగదీశ్వర్ రెడ్డి ఫామ్ హౌస్ కు పెద్ద ఎత్తున మట్టిని అక్రమంగా తరలించారని, వారి ప్రభుత్వంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అండతోనే వేలాది ట్రిప్పుల మట్టిని అనేక ప్రాంతాల నుండి తరలించి పంపారని గుర్తు చేశారు. కనీసం మద్దూరు చేగూరు మధ్య ఆరు కిలోమీటర్ల పొడవున రోడ్డు వేయించి ఉంటే ప్రజలకు ఇబ్బందులు తీరేవి కదా అని అన్నారు. తను ఎమ్మెల్యే అయ్యాక బుగ్గని గుడా బండోని గుడా పలు గ్రామాల రోడ్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పుడు చేగురు నుండి మద్దూరు వరకు ఆరు కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డును ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి దాదాపు 40 లక్షల రూపాయల మేరకు ఖర్చు చేసి రోడ్డును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం మాత్రమే ఆలోచిస్తామని సొంత అవసరాలు ప్రయోజనాలు తమకు అవసరం లేదని ఎమ్మెల్యే శంకర్ కరాఖండిగా చెప్పారు.

**కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి - మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ స్వాగతం ఏర్పాటు చేశారు. ఆయా రోడ్డు పనుల ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నందిగామ మండలం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల కొన్ని విమర్శలను ఆయన కొట్టిపారేశారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

- కుంచం పెంటయ్య కుమారుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చేవెళ్ల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):**

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మహాశివరాత్రి జాతరకు విచ్చేసిన భక్తుల ఆకలిని తీర్చాలని ఉద్దేశంతో చేవెళ్ల వాస్తవ్యులు కుంచం పెంటయ్య అతని కుమారులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాశివరాత్రి సందర్భంగా జాతరకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్న భక్తుల ఆకలి తీర్చాలని అన్నదానం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కుంచం పెంటయ్య అతని కుమారులను అభినందించారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ప్రజలకు సహాయపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, కుంచం శ్రీనివాస్,కుమార్, కుంచం నరేష్, సంజీవ్,



ఆనంద్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, మంగలి యాదగిరి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, జహంగీర్, గిరిధర్ రెడ్డి, వెంకటేష్, మంగలి శీను, ఉరడి రాంప్రసాద్, అబ్దుల్ ఘని, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాలమహానాడు నాయకులు



**కోహెడ, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**

గురువారం రోజున జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును జాతీయ మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్ తమ సంఘం నాయకులైన పట్ట భద్రులతో కలిసి వినియోగించుకున్నారు. గురువారం ఉదయమే కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి చేరుకుని వారి ఓటు హక్కును వినియోగించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సారి పట్ట భద్రులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వివరించారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో జాతీయ మాల మహానాడు నాయకులు ఆరె శ్రావణ్,రజిత,శరత్ తో పాటు తదితరులు ఉన్నారు.

## యోగేశ్వర ఆలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమం



**తొగుట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి ):**

తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని యోగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం సాయి రెడ్డి రాంరెడ్డి

**మర్కూక్ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి )**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని సాయి రెడ్డి రాంరెడ్డి అన్నారు, గురు వారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రం లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పరిశీలించిన మర్కూక్ మండల బీజేపీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజలు బిజెపి వైపు ఉన్నారని భారతదేశం ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు బిజెపికి పట్టం కట్టారని కచ్చితంగా బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి మర్కూక్ మండల మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా, ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్, నాయకులు మెర్సు కిషోర్ రెడ్డి, బాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు ఆహ్వాన పత్రిక అందజేత



మర్కూక్ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ లోని పురాతన దేవాలయం శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక గురువారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి అందజేసిన అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, శ్రీ ఉమా మహేశ్వర దేవాలయం చైర్మన్ బల్లి శ్రీనివాస్, ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ మమ్మల్ని ఆప్యాయంగా పలకరించారని, శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని శుక్రవారం నిర్వహించే ఉమామహేశ్వర కళ్యాణం లో పాల్గొనవలసిందిగా కెసిఆర్కు తెలియజేయడం జరిగిందని అన్నారు, బిఆర్ఎస్ నాయకులు రాజారావు, ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల కేంద్రంలో ఆకస్మికంగా చనిపోయిన బైరమోని నరసింహ కుటుంబానికి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎల్ఐసి అడ్వైజర్ రమణ గౌడ్ 5000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో గుండ్రాతి పండు గౌడ్ రొయ్యల ఆంజనేయులు ఎడమ హరికిషన్ రెడ్డి సురేందర్ రెడ్డి కడియాల రామకృష్ణ గుంటి గణేష్ తుపాకుల మల్లయ్య కటిక వెంకటయ్య సూరమోని అనంత గిరి కడియాల రవి కడియాల శ్రీను పిట్టల ఆంజనేయులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### దరువు అంజన్న ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేసిన టి యు డబ్ల్యూ జె (ఐజెయు) అధ్యక్షుడు: విరాహత్ అలీ

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి )



ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, ఓ యు జెఏసీ ఛైర్మన్ దరువు అంజన్న మాతృమూర్తి కమ్మరి లలితమ్మ పరమపదిం చడంతో ,టి యు డబ్లూ జె (ఐజెయు) అధ్యక్షుడు విరాహత్ అలి దరువుఅంజన్న ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజన్న తో ఆయన కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని ,1990 దశకంలో సమాజం కోసం,తెలంగాణ ఉద్యమం కోసం తాము కలిసి చేసిన కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు, లలితమ్మ మృతి పట్ల అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని సూచించిన విరాహత్ అలీ ,ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె ( ఐ జె యు ) మేడ్చల్ జిల్లా అధ్యక్షుల గడ్డమీది బాలరాజు, దయాకర్ రెడ్డి మహేందర్,శ్రీనివాస్, అంజన్న కుటుంబ సభ్యులని పరామర్శించి సంతాపం తెలిపారు

## సమాజ ఆరోగ్య భద్రత విషయంలో రాందేవ్ రావు హాస్పిటల్ ముందడుగు

**– రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు**

కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :

సమాజ ఆరోగ్య భద్రత విషయంలో రాందేవ్ రావు హాస్పిటల్ ముందడుగులో ఉందని రాందేవ్ రావు హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు అన్నారు. మార్చి 2 ఆదివారం దేర్మాటలజీ, ఈఎన్ టి క్యాంప్ ఉచితంగా ఉదయం 9గంటల నుండి 2గంటల వరకు నిర్వహిస్తామని సీఈఓ యోబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు ఈ ఎన్ టి సర్జన్స్ డాక్టర్ శ్వేత ఎంబిబిఎస్, ఎం ఎస్ ఈ ఎన్ టి (గోల్డ్ మెడలిస్ట్), డాక్టర్ డి. లావణ్య ఎంబిబిఎస్, ఎం ఎస్ ఈ ఎన్ టి ల్యాబ్ నిర్వహిస్తామన్నారు. డాక్టర్ల సలహామేరకు స్లీప్ స్టడీ10000ఐ - 2500 సీటి, 5000ఐ-1000 చేయబడును. మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చులు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్లు ఇన్ఫెక్షన్ లకు ఉచితంగా డాక్టర్ సి. స్వాతి ఎంబిబిఎస్, డిడి వివెల్, ఫ్ జి యు హెచ్ ఎస్, డాక్టర్. కే. శ్రీహర్ష ఎండీ, ( డి ఆర్ ఎల్) లతో పరీక్షలు చేయబడును. డాక్టర్ల సలహామేరకు సీబీపీ, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పిటిఏ, ఐఎంపి, 



ఓఏఈ ఉచితంగా చేస్తామని తెలిపారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలియజేసారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ ఎండీ, విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

## క్రీడలు శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింప చేస్తుంది

**– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :

విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో పాల్గొని మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప చేసుకోవాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.గురువారం కెపిహెచ్బి డివిజన్ 9 వ ఫేజ్ గ్రౌండ్‌లో తెలంగాణ జాగృతి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో పట్టు సాధించాలని క్రీడా పోటీల ద్వారా పిల్లల్లో పోటీ తత్వం పెరిగి లక్ష్యం వైపు పరిగెడతారు అని అన్నారు. అంతేకాకుండా యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాస రావు, జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజేష్,



గోపి, నారాయణరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**– పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, వీరేందర్ రెడ్డి**

చేవెళ్ల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో శ్రీ అమృత పంచలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శివపార్వతుల కల్యాణం కనుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ మాజీ సర్పంచ్లు సులోచన అంజన్ గౌడ్, వీరేందర్ రెడ్డి వాణిశ్రీ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుని కృప గ్రామ ప్రజలపై ఉండాలని గ్రామస్తులు చల్లగా ఉండాలని వారు భగవంతుని ప్రార్థించారు. అనంతరం సులోచన అంజన్ గౌడ్



ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివరాత్రి పూజలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :



మాన్య స్పోర్ట్స్, కల్చరల్ అకాడమీ(ఏ డివిజన్ ఆఫ్ వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్) మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కేబిఆర్ పార్క్ లో గల వినాయకుని వద్ద పూజలు నిర్వహించినట్లు వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ రామగోపాల్ రెడ్డి, ప్రమోద్ సాన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డా.బీరంగుల ఉదయ్ కిరణ్ జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ మంత్రి ఎంవి.మైసూరా రెడ్డి, పారిశ్రామికవేత్తలు రాజేంద్ర అగర్వాల్, సురేందర్ అగర్వాల్, స్కేటింగ్ దినేష్ పంచల్, ఫుట్బాల్ కోచ్ మల్లికార్జున్ గౌడ్, మ్యూజిక్ డైరెక్టర్ ప్రణయ్ కుమార్, ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. 1992లో స్థాపితమై మానసిక శారీరక వికలాంగులైన బాలల వికాసానికి కృషి చేస్తున్నట్టు వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ ముందు ముందు వేసవి శిబిరాల ద్వార హైదరాబాదులోనే కాకుండా ఇతర జిల్లాలో ట్రైనింగ్ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నారు. స్కేటింగ్ డ్రాయింగ్ పెయింటింగ్ సంగీతం నాట్యం తదితర అంశాల్లో వారున్నచోటికే నిపుణులు వెళ్లి శిక్షణ ఇప్పించేందుకు మాన్య కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ సన్నాహాలు చేస్తుంది. ఈ బాలలకు మరింత సేవలు అందించనుంది. వితరణశీలి టి.రామచంద్రారెడ్డి అగస్టా యూఎస్ఏ 50 సం.ల నుండి నివసిస్తున్నప్పటికీ ఉన్న స్థలాన్ని మర్చిపోకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు బూరి సహాయం అందజేస్తున్నారు. తన సొంత మహబూబ్నగర్ జిల్లాలో స్వామి వివేకనంద విగ్రహాలు, దేవాలయాలు రెడ్ క్రాస్ సొసైటీకి, శంకర్ నేత్రాలయాలకు ఎన్నో నిధులు సమకూరుస్తున్నారు. అంతే కాకుండా వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్న కార్యక్రమాలకు తన సహాయాన్ని అందిస్తానని చెప్పారు. నిజామాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం ఆత్మ చరణ్ రెడ్డి కూడా వికాస పార్టీ చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మాన్య కల్చరల్, స్పోర్ట్స్ అకాడమీ చేపట్టే కార్యక్రమంలో ఆసక్తి కలవారు ఫోన్: 9848883888 నెం.లో సంప్రదించి పాల్గొనాలని కోరారు.

# డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కు టీఎన్జీవోస్ ఘన సన్మానం

ముషీరాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :
సమాజ సేవలో డా.రాజ్ నారాయణ ముదిరాజ్ చేస్తున్న సేవలు అమోఘం అని టీఎన్జీవోస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జగదీశ్వర్ అన్నారు. ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థ దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని టీఎన్జీవో సెంట్రల్ ఆఫీసులో డా.రాజ్ నారాయణ ముదిరాజ్ సన్మాన సభ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. శాలువా పూలమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. గత 40 సం.లుగా ప్రముఖ స్వచ్ఛంద సేవ సంస్థ అయిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సంస్థను స్థాపించి 1985 నుంచి 2025 వరకు నిర్విరామంగా 40 ఏళ్లుగా సేవలను గుర్తించి ఈ సన్మానం చేశామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ నిర్వహిస్తూనే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేసి అందరి మండల పొందాలని గుర్తు చేశారు. టీఎన్జీఎస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి డా.ముజీబ్ హుస్సేన్ మాట్లాడుతూ గత 40 సం.లుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి, గుండె, క్యాన్సర్ నివారణ, మాదకద్రవ్యాల వ్యతిరేకం, జాతీయ సమైక్యత, మతసామరస్యం, క్షయ, కాలుష్య నివారణ మొదలగు ఎన్నో కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తూ డా.రాజనారాయణ ముదిరాజ్ సేవలను అమెరికా యూనివర్సిటీ వాళ్ళు గుర్తించి ఇటీవల ఆయనకు




ఘనంగా అక్కడ అమెరికాలో సన్మానించాలని అన్నారు. ఈ సందర్భంగా డా.రాజనాను ముదిరాజ్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 2020 ఆగస్టులో ఉస్మానియా ఆసుపత్రిలో రిటైర్ అయ్యానని వివరించారు. టిఎన్జీవోస్ రాష్ట్ర నాయకులు అధ్యక్షులు కార్యదర్శులు తన సేవలను గుర్తించి సన్మానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# మీడియా.. ప్రజల పక్షం ఉండాలి బీజేపీ నేత, ఎంపీ డీకే అరుణ

**– నారాయణపేటలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయం, ఎల్ ఎస్ టీవీ స్టూడియో ప్రారంభం**

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి )
సమాజంలో మీడియా పాత్ర చాలా విలువైనదని, మీడియా రంగం ప్రజల పక్షం ఉండాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యాలయాన్ని, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ,సీనియర్ జర్నలిస్టు లొట్టి శ్రీను ఏర్పాటు చేసిన ఎల్ ఎస్ టీవీ ఛానెల్ ను ఆమె ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,గుడిగ రఘు,బండి విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీక అరుణ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేయటంలో ఎల్ ఎస్ టీవీ ముందుండాలని, సామాన్యుల సమస్యలు వెలుగు చూసేలా కృషి చేయాలని సూచించారు. పాలకులు చేసే తప్పిదాలను మీడియా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకు వెళ్ళి ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో మీడియా రంగం మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ తరం పాత్రికేయులు వార్తల సేకరణ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని



సూచించారు. జర్నలిస్టులు చైతన్యవంతంతో ప్రజల తరపున నిలవాలని అన్నారు. వెనుకబడిన జిల్లాగా ఉండే నారాయణపేట జిల్లాలో జర్నలిస్టులు మరింత చైతన్యంతో ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహ్మద్ రఫీ, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు లొట్టి శ్రీను, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి మాధవ్, కోశాధికారి లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం, అన్నదానం

**– అన్నదానం నిర్వహించిన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

యాచారం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):
మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నందివనపర్తిలోని నందీశ్వర క్షేత్రం వద్ద కొనసాగుతున్న మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు 5 వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .పరమేశ్వరుని అనుగ్రహంతో అన్నదాన కార్యక్రమం ప్రతి ఏటేటా నిర్వహిస్తున్నామని రాచర్ల అన్నారు. నేడు పూర్ణాహుతి, రథోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. భక్తులు ప్రజల సందర్శనతో ఈ క్షేత్రం మరింత ప్రసిద్ధి చెందుతుందని ఈ క్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ఈ క్షేత్రానికి వేలాదిగా తరలివస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ



అనువంశి ధర్మకర్త పల్ల విజయేం దర్ రావు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ నాయకులు పొలమోని రామకృష్ణ యాదవ్, మూడేడ్ల వెంకట్ రెడ్డి, నెర్రే శ్రీశైలం, పాశం జయప్రకాష్, వేలాదిగా ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ భగత్ సింగ్ పార్క్ లో క్రికెట్ టోర్నమెంట్

**– విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



బాలానగర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :
మహాశివరాత్రి జాగరణ లో భాగంగా ప్రతి సంవత్సరం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గారి సహకారంతో ఉదయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ పార్క్ లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు హాజరై క్రికెట్ పోటీలను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఇందిరాగాంధీ పూర్ కిచేందిన టీం అక్రం రన్నరప్ గా నిలిచిన పవన్ టీం లకు కప్పులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ గౌడ్, తేజ, గట్ల శేఖర్, రోహిత్, బిజ్జు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యాదయ్య



చేవెళ్ల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):
ఏడుపాయల జాతర సందర్భంగా వన దుర్గ భవాని అమ్మవారిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు ఎంత సుభిక్షంగా ఉండాలని వారు అమ్మవారిని ప్రార్థించనని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**– ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ**

చేవెళ్ల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):
ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం జరిగిన 30ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేవని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాది ఆదేశానుసారం మార్చ్ 1 న మాదిగ అమరవీరుల సంస్మరణ సభలు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో




అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని, మాదిగల ఆత్మగౌరవం అస్తిత్వం కోసం జరిగిన పోరాటంలో సురేందర్, భారతి, ప్రకాష్, జీవం, మహేష్, ప్రభాకర్, రవి తదితరులు తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా పెట్టి అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఆత్మగౌరవ పోరాటానికి మూడు దశాబ్దాలు నిండిన సందర్భంగా ఆ అమరవీరుల త్యాగాలను స్మరించు కొని భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడానికి అమరవీరుల సంస్మ రణ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను కలిసిన మోతీనగర్ కమిటీ సభ్యులు



కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పాండురంగ నగర్ మరియు మోతినగర్ కు సంబంధించిన నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంలో కమిటీ సభ్యులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను గురువారం తన జూబ్లీహిల్స్ లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గోపి శెట్టి రాఘవేందర్, సుధాకర్ రెడ్డి, మరియు కమిటీ మెంబర్స్ రామకృష్ణారావు, బుచ్చయ్య, నరసింహులు, జనార్ధన్, మల్లికార్జున్ రెడ్డి, నాగేశ్వరరావు, అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ నందీశ్వర్ రెడ్డికి సన్మానం

– సన్మానించిన జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్




యాచారం, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి):

నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సిఐ నందీశ్వర్ రెడ్డిని గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఇతరులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ప్రధానంగా యువత డ్రగ్స్, గంజాయి బారిన పడుతున్నారని వాటి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీఐని కోరారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని అరికట్టాలని కోరారు. మద్యం మత్తుల్లో వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ మరణాలకు గురవుతున్నారని ఈ క్రమంలో అవగాహన సదస్సులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిత్యం కృషి చేస్తున్నారని మెరుగైన మరింత శాంతిభద్రతలకు నాయకులు, ప్రజలు సహకరించాలని సిఐ సూచించారు. సిఐని సన్మానించిన వారిలో పలువురు ఉన్నారు.

## నేడు చేవెళ్లలో అన్నప్రసాద వితరణ

చేవెళ్ల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):



చేవెళ్ల గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొంటున్నారు. అందులో భాగంగా మహా శివరాత్రి జాతరకు విచ్చేసిన భక్తులకు చేవెళ్ల వాస్తవ్యులు సెవెన్ హిల్స్ గ్రూప్ సభ్యులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో, అత్తేలి జగన్నాథ్ రెడ్డి పుష్కరిణి వద్ద వేరువేరుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సుందరాపురం నుండి ముస్తాబై బయలుదేరిన ప్రభ

– శ్రీ మాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివార్ల కళ్యాణానికి బయలుదేరిన ప్రభ

కేశంపేట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని సుందరాపురం కాకునూరు లే మామిడి నిదద వెళ్లి గ్రామా శివార్ల మధ్యలో స్వయంభూగా వెలిసిన శ్రీ మహా లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించే కళ్యాణంలో భాగంగా ఎదురుకోళ్ల కోసం ప్రభను ముస్తాబు చేసి సుందరాపురం నుండి కాకునూరు మీదుగా నందీశ్వరులతో బయలుదేరనున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ యారం భాస్కర్ రెడ్డి అల్లం ప్రతాప్ రెడ్డి అల్లం హనుమంత్ రెడ్డి పగడాల ఆంజనేయులు భవనం పాండురంగారెడ్డి అల్లం పెద్ద కోటిరెడ్డి భవనం వెంకటేశ్వర్ రెడ్డి దగ్గుల హనుమంతు రెడ్డి



అల్లం రామ్ రెడ్డి దగ్గుల సందీప్ రెడ్డి అల్లం ప్రతాప్ రెడ్డి జట్టూరి గోపాల్ రెడ్డి అల్లం చిన్నకోటిరెడ్డి యారం నారాయణరెడ్డి వెంపాటి వెంకటేశ్వర్ రెడ్డి భవనం అమర్నాథ్ రెడ్డి తోపాటు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సురంగల్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్



– ముఖ్యఅతిథిగా ఎస్ఐ ముజాఫర్ అలీ టోర్నమెంటును ప్రారంభించారు

మొయినాబాద్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో గాండ్ల సంతోష్ కుమార్ క్రికెట్ గ్రౌండ్ లో శివరాత్రి పార్వదినం ను పురస్కరించుకొని బుధవారం రాత్రి మొత్తం గ్రామానికి చెందిన మేకల మల్లేష్ ఎంఎంవై -9 సార్లు షార్ట్ గ్రౌండ్ బౌండరీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. రాత్రంతా నిర్వహించిన టోర్నమెంట్ లో మొయినాబాద్ మండల పరిధిలోని గ్రామాల క్రికెట్ జట్లతోపాటు చేవెళ్ల గ్రామాల బాలాపూర్ ప్రాంతాల నుండి క్రీడాకారులు విచ్చేసి పోటీలలో పాల్గొన్నారు. టోర్నమెంట్ బుధవారం రాత్రి 8 గంటల నుంచి గురువారం ఉదయం 7 గంటల వరకు కొనసాగింది. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్నవారు జాగారం చేసే క్రమంలో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని రాత్రంతా మేల్కొని ఉన్నారు. టోర్నమెంట్లో సుమారుగా 40 జట్ల వరకు పాల్గొన్నాయి. టోర్నమెంట్ లో



ప్రథమ స్థానం నిలిచిన చెవెళ్ల జట్టుకు 5000 నగదు షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన తోలుకట్ట జట్టుకు 1500 నగదు బహుమతితో పాటు షీల్డ్ బహుకరించారు. ఈ టోర్నమెంట్కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ ముజాఫర్ అలీ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం సందర్భంగా జాగారం చేసే క్రమంలో రాత్రి సమయంలో తమ సమయాన్ని వృధా చేయకుండా టోర్నమెంట్లో పాల్గొనడం మంచి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భావితరాల యువతకు ఆదర్శవంతమైన కార్యక్రమము అని చెప్పారు. గ్రామీణ యువత చెడు మార్గంలో నడవకుండా తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. క్రీడాలు ఇరు ప్రాంతాల మధ్య మంచి స్నేహ బంధాలను పెంచుకోవడంతో పాటు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంత దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మల్ల సీతారాం రెడ్డి, పోతుల ప్రభు యాదవ్, పోతుల రాజు యాదవ్, బుర్ర జగన్, చేగురి విజయ్ గౌడ్, దా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గాండ్ల వీరు, పాండు యాదవ్,జగన్ రెడ్డి ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి దిశగా ప్రయాణం



– శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్ పేట్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు గురువారం మర్పల్లి మండల పరిధిలోని కేసారం నుండి చోరమామిడి 11 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారిని 3.40 కోట్లతో ధరణ పనులకు



కనుక్కోడే రావులపల్లి గ్రామంలో వద్ద ఈరోజు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తన వంతు సహస్రక్తుల కృషి చేస్తానని వికారాబాద్ జిల్లా అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అనేక నిధులు తీసుకువచ్చి గ్రామీణ ప్రాంత ప్రజలకు అభివృద్ధి చేయడమే తన వంతు లక్ష్యమని ఆయన కొనియాడారు ఆర్ అండ్ బి రోడ్లు పంచాయతీ రోడ్లు అన్ని అభివృద్ధి నిధులు తీసుకువస్తానని ఆయన అన్నారు కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేయడం మన కర్తవ్యం అని ఆయన కొనియాడారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన జీవన్గి







**-అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం**
**-ఘనంగా రథోత్సవం**
**-నేడే కుస్తీ పోటీలు**

**బషీరాబాద్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో కాగ్నానది ఒడ్డున వెలసిన సుప్రసిద్ధమైన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహాశివరాత్రి పురస్కరించుకొని గురువారం రోజు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం పట్లోళ్ల సునీత వీరారెడ్డిని కూర్చోబెట్టి అంగరంగ వైభవంగా వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలి రావడం జరిగింది గ్రామంలో యువకులు మహిళలు కళ్యాణ మండపంలో భక్తుల సమక్షంలో పూజారుల చేత కర్ణాటక హల్కటి మునీంద్ర శివ చార్యుల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఘనంగా రథోత్సవం

భక్తుల కోలహాల మధ్య డప్పులతో స్వామివారి రథోత్సవానికి పూల అలంకారతో ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబ్ చేయడం జరిగింది. రథోత్సవానికి అన్ని రకాల కుంభంతో పూజా కార్యక్రమం చేసి శ్రీ మునీంద్ర స్వామి వారిని రథంలో కూర్చోబెట్టి, ఆలయ కమిటీ గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు రథన్ని లాగుతూ హర హర మహాదేవ అని శివనామ స్మరణంతో జీవన్గి మొత్తం మారుమోగడంతో జీవన్గి గ్రామ పెద్దలు యువకులు ఆనందోత్సవం చేశారు. మరియు ఆలయ కమిటీ వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

నేడే కుస్తీ పోటీలు

బషీరాబాద్ మండలం జీవన్గి మహాశివరాత్రి ఉత్సవాలు కుస్తీ పోటీలు ప్రత్యేకత ఉంటుంది కాగ్న నది ఇసుక దిబ్బలో ఆదివారం రోజ కుస్తీ పోటీలు ఎనిమిది గంటలకు ప్రారంభమవుతాయి ని ,వివిధ గ్రామాల నుండి ఇతర రాష్ట్రాల నుండి కర్ణాటక మహారాష్ట్ర నుండి కుస్తీ పైల్వాన్లు మరియు తెలంగాణ జిల్లాల నుండి వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున యువకులు తరలి రావడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. కుస్తీ పోటీలు అయిన తర్వాత ఆలయ కమిటీ వారు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## దేశంలోనీ నిష్ణాతులతో వేగవంతంగా సహాయక చర్యలు చేపట్టుతాం

**- మూడు నెలల్లో తిరిగి సోరంగ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

దేశంలోని అన్ని ఏజెన్సీల నిష్టాతులతో రెండు మూడు రోజుల్లో వేగవంతంగా సహాయక చర్యలు చేపట్టుతామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంతరావు,తోకలిసి, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు. రెండు మూడు నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగ పనులను ప్రారంభించడం తన యొక్క దృఢ సంకల్పం అని వివరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసు కొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాన్వేషణను ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సోరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు ఆర్మీ ,నేవీ,ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ, కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, టిబియం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటికి



తేవడం జరుగుతుందని, తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగిం చుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడు తున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు, తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించా యని, సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వాహణ శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్ కర్నూలు కలెక్టర్ బాధవత్ సంతోష్ జిల్లా ఎస్.పి గైక్వాడ్ రఘునాధ్, టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్.సి.యం.డిముషారాఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెనీ ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెనీ బేస్ క్యాంపులో సమీక్ష సమా వేశం నిర్వహించారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన సీఐ మరియు ఎస్ఐ

**కొడంగల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :**



కొడంగల్ పట్టణ శివారులోని మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలను కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ జీవి. సత్య నారాయణ గురువారం సందర్శిం చారు. విద్యార్థులకు అంది స్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థు లకు కల్పిస్తున్న సదు పాయాలను, విద్య బోధన గురించి అడిగి తెలు సుకున్నారు. విద్యార్థులకు ఇస్తున్న బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్, డిన్నర్ విషయమై ప్రిన్సిపల్స్ తో అడిగి తెలుసుకున్నారు.

## త్వరలోనే విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

**-డాక్టర్ కే.రవికుమార్**



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాల మేరకు అచ్చం పేట ఏరియా ఆసుపత్రిలో గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక కంటి శిబి రాన్ని ఆర్బీఎస్కే ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె.రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి నిపుణులు డాక్టర్ జి. విజయపాల్ బృందం ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల్య స్వస్థ కార్యక్రమం (పాఠశాల ఆరోగ్య కార్యక్రమం)లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల మరియు కళాశాలలో చదువుతున్న 5,780 విద్యార్థుల కు రెండు విడుదలగా కంటి పరీక్షలు నిర్వహించగా 1,893 మంది విద్యార్థిని విద్యార్థులకు దిష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించామని ఈ విద్యార్థులకు ఈనెల 17 నుండి 5 మార్చి వరకు అచ్చంపేట,నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి నేత్రవైద్య నిపుణులచే మరల కంటే పరీక్షల నిర్వహిస్తామని అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో అచ్చంపేట,కల్వకుర్తి డివిజన్లలో చదువుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ మరియు కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక ఆరోగ్య కంటి పరీక్షలు 75 మంది విద్యార్థులకు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ విజయపాల్, వెంకటేష్, గణేష్, కుమార్, భగవంతు, టీ.యాదగిరి, ఆరోగ్య కార్యకర్తలు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ దర్శనం అమోఘం వనదుర్గమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి

**కొల్చారం (ప్రజాజ్యోతి )**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడు పాయల వనదుర్గామాతను నర్సాపూర్ శాసన సభ్యులు వాకిటి సునీతా లక్ష్మరెడ్డి దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. జాతర రెండవ రోజు గురువారం నాడు ఏడు పాయలకు విచ్చేయగా ఆలయ పూజారులు స్వాగతం పలికారు. పూజలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి కొంగు బంగారమై ఆశీర్వదిస్తుందని పేర్కొన్నారు. ఆమె వెంట మాజీ సీడీసీ చైర్మన్, నరేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సంతోష్ రావు, నాయకులు కాశీనాథ్, గోదావరి, బాగా రెడ్డి, వేమారెడ్డి,రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్, ఎండుగుల కృష్ణ వెంకటేశం, కొమ్ముల యాదగౌడ్ ,సిద్ధి రాములు, చిట్యాల యాదయ్య, తుక్కాపూర్ ఆంజనేయులు, సోమ నరసింహులు,గౌరీ శంకర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలి

**-డి హెచ్ పి ఎస్ అధ్యక్షుడు కొమ్ము భరత్**



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

మార్చ్ 10,11,12 తేదీలలో వేములవాడలో జరుగునున్న డి హెచ్ పి ఎస్ రాష్ట్ర విధి విస్తృత స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని డి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ విజ్ఞప్తి చేశారు. గురువారం తాడూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నిధుల సాధన,కుల వివక్షత, అంటరాని తనం నిర్మూలన, దళితుల ఆత్మ గౌరవం, రాజ్యాంగ పరిరక్షణ, జనాభా ప్రాతిపదికన ఎస్సీల రిజర్వేషన్ల పెంపుదల, సామాజిక న్యాయం, దళితుల సమస్యల పరిష్కారం, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, అంబేద్కర్ అభయాహస్తం, 12 లక్షల సాధన ఇతర అనేక డిమాండ్ల సాధనకై జరుగుతున్న సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, లక్ష్మయ్య, బంగారయ్య, నాగరాజు, జక్కయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం నిరంతర పోరాటం

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహా**




నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

పేదల కోసం నిరంతరం పోరాటం చేయడమే సిపిఐ పార్టీ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహా అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణా చారి భవన్ లో కల్వకుర్తి పట్టణానికి చెందిన బీసం మైబు,తప్పేట రామస్వామి లు బాల నరసింహ ఆధ్వర్యంలో సి పి ఐ పార్టీలు చేరారు. ఈ సందర్భంగా బాల్ నరసింహ మాట్లాడుతూ సిపిఐ పార్టీ పుట్టిందే పేదల కోసమని నిత్యం పోరాటాలు బలిదానాలు చేసి ఇప్పటివరకు సిపిఐ పార్టీ చెక్కుచెదరకుండా 100 సంవత్సరాలలోకి అడుగు పెట్టిందని అధికారమున్నా,లేకున్నా నిరంతరం పేదల పక్షాన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు వెళుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ నాయకులు వార్ల వెంకటయ్య,కేశవులు, మారేడు శివశంకర్, గద్దం శ్రీనివాసులు, శివకృష్ణలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం డైల్ యువర్ డిఎం కార్యక్రమం

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి



ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే డైల్ యువర్ డి ఎమ్ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా రోడ్డు రవాణా సంస్థ డిపో మేనేజర్ ఏ.యాదయ్య గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డైల్ యువర్ డి ఎమ్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లాలోని వివిధ గ్రామాల ప్రయాణికులు, ప్రజలు తమ విలువైన సూచనలు, సలహాలు,సమస్యలు ఫోన్ నెంబర్ 9959226288 కు తెలియ జేయాలని ఆయన కోరారు.

# జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న శివరాత్రి ప్రత్యేక అభిషేకాలు





నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ పట్టణంలోని రామాలయం,పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయాల ఆవరణలో గల పరమశివునికి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయిని రామాలయ ప్రధాన అర్చకుడు కందాడై వరదరాజన్ అయ్యన్గార్, పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్లు తెలిపారు. బుధవారం శాస్త్రోక్తంగా పరమశివునికి ప్రత్యేక అభిషేకలు పూజలు సామూహికంగా భక్తులచే నిర్వహించడం జరిగిందని లింగోద్భావ సమయంలో విశేష ద్రవ్యాలతో విశాఖ పూజలు అనంతరం సామూహిక భజనలు నిర్వహించి పద్దతి ఆంజనేయ స్వామి దేవాలయం లో 11 సార్లు ప్రత్యేకంగా భక్తులచే రుద్రాభిషేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. రామాలయంలో భక్తుల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్రవ్యాలతో అభిషేక పూజలు సామూహికంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులందరికీ సామూహిక ప్రత్యేక ప్రసాదాలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్థం రవీందర్, మల్లేష్, భక్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకా తప్పనిసరి డాక్టర్.రవి కుమార్ నాయక్





నాగర్ కర్నూల్, (టౌన్)ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

ప్రతి చిన్నారికి సంపూర్ణ వ్యాధి నిరోధక టీకా కరుణ చేయడం తప్పనిసరిగా వేయించాలని, నవజాత శిశువులకు పుట్టిన 24 గంటల లోపే బీసీజీ,పోలియో, హైపటైటిస్-బి వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా చేయాలని నాగర్కర్నూల్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్. రవి కుమార్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా లోని మన్ననూర్, వటర్లపల్లి గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, దోమల పెంట మరియు ఈగలపెంట ఆరోగ్య ఉపకేంద్రాలను అకస్మికంగా తనఖీ చేసి టీకా కరుణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకా కరనే మన లక్ష్యంగా పనిచేయాలని చిన్నారుల డ్యూ లిస్ట్ ప్రకారం టీకా కరుణ చేసిన గర్భవతులు మరియు చిన్నారుల వివరాలను యు-విన్ పోర్టర్లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హాజరు పట్టికను, మందుల నిల్వలను, వ్యాక్సిన్ నిలువలను, ఓపీ సేవల రికార్డులను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణ సిబ్బంది టీ.యాదగిరి, అబ్దుల్ సలీం,ఎం ఎల్ హెచ్ పి లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలను అభివృద్ధికి కృషి చేయాలి

**-జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి




ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ జి.మాధవి ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా నడి బొడ్డున ఉన్న ఈ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని, కళాశాల 1967 సంవత్సరంలో స్థాపించబడిందని ఇప్పటికీ 58 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ కళాశాలలో మొత్తం తొమ్మిది గ్రూపులు ఉన్నాయని ఇందులో జనరల్ గ్రూప్స్ BIPC, MPC, CEC, HEC, HEC ఉర్దూ మీడియంల తో పాటు నాలుగు వొకేషన్ గ్రూప్లు CT, ET, LMDT, AET ఉన్నాయని కళాశాల లో ప్రతి సంవత్సరం దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు అడ్మిషన్లు తీసుకుంటున్నారని,ఎంతో అనుభవం కలిగిన విద్య అధ్యాపక బృందం బృందం కళాశాల లో ఉందని,ఈ కళాశాలలో గతంలో చదువుకున్న వారు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తీర్ణత శాతం మరియు అడ్మిషన్లు బాగా పెరిగాయని, కళాశాల ప్రస్తుతం శిధిలావస్థలో ఉందని ప్రభుత్వం పెద్దలు కళాశాలకు కొత్త భవనాన్ని ఏర్పాటు చేసి కొత్త కోర్సులు అందుబాటులోకి తెచ్చి ఈ కళాశాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్ వద్ద హై టెన్షన్..! టిఆర్ఎస్ మాజీ మంత్రులకు అడ్డుకున్న పోలీసులు

- రోడ్డుపై బైఠాయించిన మాజీ మంత్రి హరీష్ రావు
- పోలీసుల టిఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం
- మంత్రులు హెలిప్యాడ్లో వస్తున్నారు పోతున్నారు
- సీఎం ఎన్నికల ప్రచారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు
- ప్రజల ప్రాణాల కన్నా సీఎంకు ఎన్నికలే ముఖ్యమా..
- ఏజెన్సీలు వస్తున్నాయి పోతున్నాయి ఫలితం మాత్రం శూన్యం
- మాజీ మంత్రి హరీష్ రావు



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలోని ఎస్ఎల్బిసి టన్నెల్ లో జరిగిన సంఘటన నిమిత్తం గురువారం బి ఆర్ ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు, లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజ్, మర్రి జనార్దన్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఘటన స్థలం టన్నల్ వద్దకి సందర్శింత నిమిత్తం వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని, నివారించడంతో పోలీసుల నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది తద్వారా ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది, ఇదిలా ఉండగా ఐదు మందికి మాత్రమే సొరంగం వద్దకి పర్మిషన్ ఇస్తామని ఉన్నత అధికారులు చెప్పడంతో, మాజీ మంత్రుల పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది, దీంతో మాజీ మంత్రి హరీష్ రావు నాయకులు రోడ్డుపై బఠాయించడంతో ఎస్పీ దగ్గరకు వచ్చి చర్చించడంతోపాటు షరితుల విధించి మూడు నాలుగు కార్లలో సొరంగం వద్దకి ఎస్కార్ట్ ఇస్తూ, టన్నెల్ వద్దకు పంపించడం జరిగింది. సొరంగం వద్ద చేరుకున్న మాజీ మంత్రుల బృందం అన్ని కోణాల్లో ఘటనకు సంబంధించి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,ర్యాట్ హొూల్ మైనర్స్ తోపాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న వర్కర్స్ తో అన్ని కోణాల్లో ఘటనకు సంబంధించి అన్ని వివరాలు సేకరించారు. అనంతరం మీడియా సమావేశంలో మాజీ నీటి పారుదల మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ సొరంగంలోపల సంఘటన జరిగి ఆరు రోజులు గడుస్తున్న సహాయక చర్యల్లో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఆరోపించారు. గతంలో కూడా మేము కాళేశ్వరం లో భాగంగా సొరంగంలో కూలిపోయినప్పుడు సి పేస్ ఊట నీళ్లను ను మేము కూడా నిమిషానికి 9000 లీటర్లను డి వాటరింగ్ చేశామన్నారు, గతంలో టీపీఎం మిషన్ల బేరింగ్లకు 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామన్నారు , ఈ టన్నెల్ కొరకు మా ప్రభుత్వంలో 3900 కోట్లు వ్యయంతో పనులు చేశామన్నారు ,ఒక అంచనా మేరకు నిష్టాతులతో ముందే పనులు చేస్తే బాగుండేదని ఆయన వివరించారు. సొరంగంలో పనులు ప్రారంభించక ముందు జియో లాజికల్ ఇండియా వారి వేరే బృందాలతో సలహాలు తీసుకొని పనులు ప్రారంభిస్తే ఈ ఘటన చోటు చేసుకోకపోయదని ఆయన వివరించారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రభుత్వం కొంతమేర నిర్లక్ష్యం వహించిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. అదేవిధంగా మంత్రులు చపార్లలో లో వస్తున్నారు పోతున్నారు కానీ ఈ రెస్క్ ఆపరేషన్లు సరైన గైడెన్స్ ఇవ్వలేదని తద్వారా రిస్కు ఆపరేషన్లు పురోగతి సాధించలేదని ఆయన తెలిపారు. సొరంగం లోపల చిక్కుకున్న వారిని బయటికి తీసుకొని రావడంలో ప్రభుత్వం ఫెయిల్ అయిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కి ఎన్నికలే ముఖ్యమా..? టన్నెల్లో చిక్కుకున్న 8 ప్రాణాలు ముఖ్యం కాదా అని ఆయన ప్రశ్నించారు. టన్నెల్ చిక్కుకున్న వారి కుటుంబాలతో కలవకుండా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా రెస్కు ఆపరేషన్ వేగవంతం చేసి 8మంది ప్రాణాలను కాపాడాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. టన్నెల్ వద్ద టిఆర్ఎస్ మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితరులు ఉన్నారు

# ప్రశాంతగా ఎమ్మెల్సి ఎన్నికలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం మెదక్ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శనలో పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ సరళిని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, టీచర్స్ మొత్తం పోలింగ్ కేంద్రాలు 43 ఉన్నాయని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్ల పట్ల ప్రజల్లో మంచి స్పందన లభించిందని చెప్పారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల వరకు గ్రాడ్యుయేట్-43% శాతం పోలింగ్ నమోదు కాగా, టీచర్స్-77% పోలింగ్ నమోదు కాబడినదని తెలిపారు. పట్టబద్రులు ఓటర్స్ జిల్లాలో ఎక్కువ ఉన్నందు వల్ల 3.30 వరకు పోలింగ్ కేంద్రం లోపల ఉన్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. పట్టభద్రుల పోలింగ్ ఇంకా కొనసాగుతుందని అన్నారు పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు మరియు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లుకుతావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అన్యక్రాంతం అవుతున్న శిఖం భూమి.



రాయపోల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

రాయపోల్ మండలంలోని మంతూర్ గ్రామంలో కుడి కుంట శిఖం భూమిని సర్వే చేసి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రం రాయపోల్ తహసిల్దార్ దివ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం మంతూరు గ్రామంలోని కుడి కుంట సర్వేనెంబర్ 9 లో దాదాపు 20 ఎకరాల శిఖం భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకొని కబ్జా చేశారన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ శిఖం భూమిని సర్వే చేయించి, హద్దు బందులు ఏర్పాటు చేసి కబ్జా చేసిన వారి నుండి శిఖం భూమికి రక్షణ కల్పించాలన్నారు. తాసిల్దార్ దివ్య మాట్లాడుతూ భూమిని సర్వే చేయించి శిఖం భూమి కబ్జాకు గురైనట్లయితే స్వాధీనం చేసుకొని హద్దుబందులు ఏర్పాటు చేస్తామన్నారు.

## ఏడుపాయల్లో బద్రోల్ల బండి ఊరేగింపు



కొల్చారం (ప్రజాజ్యోతి )

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల్లో శివరాత్రి జాతర సందర్భంగా రెండవ రోజు గురువారం నాడు మండల పరిధిలోని సంగాయపేట గ్రామానికి చెందిన భద్రోల్ల బండిని అమ్మవారి సన్నిధిలో భాజా భజంత్రీల చప్పుల్లతో ,యువకులు నృత్యాల మధ్య ఘనంగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి ,మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్, కిషన్ గౌడ్, మల్లేశం ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 27:



నిజామాబాద్, ఉమ్మడిమెదక్, కరీంనగర్, అదిలాబాద్, పట్ట భద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం జరుగు తున్న విషయం తెలిసిందే, అందులో భాగంగా శివ్వం పేట మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత ంగా జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తన ఓటు హక్కును వినియోగి ంచుకున్నారు, వారి వెంట మన్సూర్, సంతోష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వీరేష్, వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు, పట్టభద్రుల స్థానానికి శివ్వంపేట మండలంలో 547 మంది ఓటర్లు ఉండగా 439 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు, 76.48% ఓటింగ్ జరిగింది,అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ లో మండలంలో 47 మంది ఓటర్లు ఉండగా 43 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు, 91.48% పోలింగ్ జరిగింది. స్పెషల్ ఆఫీసర్ పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొడిపల్లి లో ప్రశాంతంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్



కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27

మండల కేంద్రమైన కొడిపల్లి లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం రోజున పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు 489 ఉండగా401 ఓటర్లు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీలో 82% పోలింగ్ జరిగింది అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్లో ఎనిమిది మంది ఓటర్లు ఉండగా 8 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు 100% పోలింగ్ జరిగింది పోలింగ్ కేంద్రాన్ని డిఎస్పి వెంకట్ రెడ్డి సందర్శించారు ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఆదినారాయణ పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ప్రముఖులు పోలింగ్ కేంద్రాలను బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ప్రముఖులు రమేష్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు వల్డాస్ మల్లేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ఉపాధ్యక్షుడు రఘు తదితరులు పరిశీలించారు.

## ఏడుపాయల బ్రిడ్జిపై గుర్తుతెలియని శవం



కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో గల ఏడు పాయల దేవస్థానంకు వెళ్ళు మార్గంలో మొదటి బ్రిడ్జి పై ఎడమవైపు ఫుట్పాత్ పై గురువారం ఒక గుర్తుతెలియని శవం పడియున్నట్టు గురువారం ఉదయం గుర్తించారు . అట్టి వ్యక్తి యొక్క వయసు అందాజ 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుందన్నారు.అట్టి వ్యక్తి ఒంటిపై బూడిద రంగు దానిపై డిజైన్తో కూడిన ఫుల్ షర్టు మరియు బ్లూ కలర్ జీన్స్ పాయింట్ మరియు చాక్లెట్ కలర్ డ్రాయర్ కలవు అని .పోతంశెట్టిపల్లి పంచాయతీ సెక్రెటరీ విస్లావత్ అరుంధతి అని ఫిర్యాదు లో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.మృతుని యొక్క ఆచూకీ తెలిసినచో ఫోన్ నంబర్ .8712657919 మరియు మెదక్ రూరల్. 871265 7916 ఫోన్ నంబర్లకు సమాచారం తెలు పాలన్నారు .

# శ్రీ కేతకి దేవాలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**

జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ )

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో శివాలయాల్లో శివనామ స్మరణ మారు మోగింది. బుధవారం నుండే ప్రజలు పెద్ద ఎత్తున మంగళ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి సంగమేశ్వర దర్శనానికి పోటెత్తారు. హర హర శంభో అంటూ భక్తులు శివ నామాన్ని పదేపదే స్మరించారు. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయ నాయకులు సామాజిక వేత్తలు పలువురు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివాలయాల్లో గురువారం తెల్లవారుజాము వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని జాగారాలు కొనసాగుతాయని అర్చక స్వాములు తెలిపారు. ప్రజలకు తీర్థప్రసా దాలను కందలను కొందరు పంచారు. పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శివునికి పెద్ద ఎత్తున కానుకలు సమర్పించుకున్నారు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఆలయంలో ఉన్న శివలింగా నికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను జరిపించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ



సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డీసీసీప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# దరువు అంజన్న మాతృ మూర్తికి నివాళులు



**-అంతక్రియలో పాల్గొన్న పలువురు ప్రముఖులు,కళాకారులు,జర్నలిస్టు**

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి)

కవి,గాయకులు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలిత అమ్మ గత 2 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ గాజుల రామారం డివిజన్ ద్వారాకనగర్ లో వారి నివాసం లో బుధవారం మృతి చెందారు.అంతక్రియల్లో పలువురు ప్రముఖులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డ గ్రహీత మంద కృష్ణ మాదిగ, తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, జర్నలిస్ట్



నాయకులు ఇస్మాయిల్, దరువు ఎల్లయ్య, వరంగల్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.వై.గిరి,కాళోజి టీవీ చైర్మెన్ శ్రీనివాస్, ఆర్ టీవీ ఇంచార్జి ముషం శ్రీనివాస్, శివపల్లి రాజేశం, మోహన్ బైరాగి, తదితర కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కవులు, కళాకారులు, జర్నలిస్ట్లు పలువురు మేధావులు అంతక్రియల్లో పాల్గొని పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం దరువు అంజన్న కు మనో ధైర్యాన్ని ఇచ్చి చితికి నిప్పంటించేవరకు ఉండి అంత క్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉన్నారు.ఈ అంత క్రియలు గాజులరామరం డివిజన్ ఎచ్.ఏ.ఎల్ కాలనీ హిందూ శ్మశాన వాటికలో జరిగాయి.

## సోమేశ్వర దేవాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):

గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలోని సోమేశ్వర స్వామి దేవాలయములో నిర్వహించిన మహా శివరాత్రి పూజలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగం పల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. అనంతరం సాయిబాబా ని దేవస్థానం కార్య నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా కుమిరిశెట్టి సాయిబాబా చేయించే అన్నదాన ఈ సంవత్సరం కూడా 1500 భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. అందులో భాగంగా స్వయంగా గుడికి వచ్చిన భక్తులకు ఆయన వడ్డించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేం దర్ యాదవ్, సోమేశ్వర స్వామి దేవస్థానం EO కార్య నిర్వహణ అధికారి విజయ భారతి, ఆలయ అర్చకులు సంగమేష్ మరియు చెన్నం రాజు ,భిక్షపతి, యాదగిరి, నారాయణ, నరేష్ సింగ్, విజయందర్ రెడ్డి, గిరి, శివ కుమార్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, సందీప్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి. జూపల్లి మాట్లాడుతూ మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని అన్నారు.వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగ%శీ% పనులు 2006లో ప్రారంభించడం జరిగిందని,దాదాపు 44కి. మీ సొరంగం పనులకు గాను..25కి.మీ పనులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తి కావడం జరిగిందన్నారు. 10ఏండ్ల కేసీఆర్ పాలనలో 11కి. మీ మాత్రమే సొరంగం పనులు పూర్తి చేశారని..రూ. 8లక్షల కోట్లు అప్పులు చేసి కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల్లో సొరంగం పనులు పూర్తి చేసిన కేసీఆర్.. ఈ పనులు ఎందుకు చేయలేదని జూపల్లి ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 3లక్షలకు ఎకరాలకు సాగునీరు అందుతుందని, కాంగ్రెస్ కు పేరు వస్తుందనే ఈ పనులు కేసీఆర్ చేపట్టలేదని విమర్శించారు.తక్కువ ఖర్చుతో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా సాగునీరు అందించే అవకాశం ఉంటుందని, సమస్యను పరిష్కరించే దిశగా సీఎం. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మాజి మంత్రి. హరీష్ రావు శ్రీశైలం సొరంగం సందర్శించి ,ప్రమాదంలో చనిపోయిన సీఎం. రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని అనడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వ హయంలో కాళేశ్వరం, పాలమూరు –రంగారెడ్డి, శ్రీశైలం పవర్ హౌస్ లో చనిపోతే కేసీఆర్ ఏనాడైన సందర్శించారా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు గురించి ప్రశ్నించే అర్హత కేసీఆర్, హరీష్ రావు , ఇతర బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు.ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు.టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు.గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూల మాల వేశాడా అని ప్రశ్నించారు.వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారని మంత్రి. జూపల్లి కొనియాడారు.

వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశాలు :ఎంపీ. మల్లు రవి ప్రభుత్వం అమలు చేసిన 6గ్యారంటీలో 5గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని.. వనపర్తిలో జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలతో సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నామని ఎంపీ మల్లు రవి అన్నారు.సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడి ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారని మల్లు రవి అన్నారు.

**తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్న సీఎం. రేవంత్ రెడ్డి :ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు.14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు.మార్చి 2 తేదీన రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలుచేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివ్రుద్ధికి రూ.1 కోటితో శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి,రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్,జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనసాగుతోన్న కాళేశ్వరం కమిషన్ విచారణ



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ , అన్నారం , సుందిళ్ల బ్యారేజీ నిర్మాణాల్లో అవకతవకలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ విచారణ గడువును ప్రభుత్వం పొడిగించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గురువారం హైదరాబాద్లోని బీఆర్కే భవన్లో ఉన్న కమిషన్ కార్యాలయంలో బహిరంగ విచారణ పున: ప్రారంభమైంది. గురువారం నేటి విచారణకు గజ్వేల్ ఈఎన్సీ హరిరాంతో పాటు మాజీ ఈఎన్సీ (జనరల్) మురళీధర్, కాళేశ్వరం మాజీ ఈఎన్సీ వెంకటేశ్వర్లు ), మాజీ ఈఎన్సీ (సీడీవో) నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఇప్పటికే వారంతా కమిషన్ ఎదుట బహిరంగ విచారణకు హాజరై కమిషన్ అడిగిన ప్రశ్నలకు తమ స్టేట్మెంట్తో పాటు అఫిడవిట్లు కూడా సమర్పించారు. అయితే, అనూహ్యంగా అఫిడవిట్, విచారణలో చెప్పిన విషయాలకు ఎక్కడ పొంతన లేనట్లుగా కమిషన్ సభ్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వారిని మరోసారి విచారించాలంటూ కమిషన్ వారిని విచారణకు రావాలంటూ సమాచారం అందజేసింది. దీంతో ఈఎన్సీలు మరోసారి బహిరంగ విచారణకు హాజరయ్యారు. కాగా కాళేశ్వరం కమిషన్ ఇప్పటి వరకు 109 మందిని విచారించింది. ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన ఇంజినీర్లు, సీసీ డిజైన్లు, ఓఅండ్ఎం ఇంజినీర్లు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు సమర్పించిన అఫిడవిట్లపై బహిరంగ విచారణ పూర్తి చేసింది. క్షేత్రస్థాయిలో పని చేసిన ఇంజినీర్లు, ఇరిగేషన్శాఖకు సంబంధించి పూర్వ, ప్రస్తుత సెక్రటరీలు, కమిషన్ ఎదుట అఫిడవిట్లు దాఖలు చేసిన రిటైర్డ్ ఇంజినీర్లు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల స్టేట్మెంట్లను రికార్డ్ చేసింది. మొత్తం 400 పేజీలతో నివేదికను సిద్ధం చేసినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది.